## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.04-08-2010 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 27-07-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/329- ది.30-6-10 బుధవారం, ది.1-7-10 గురువారము, ది.2-7-10 శుక్రవారము మరియు ది.6-7-2010 మంగళవారము జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/330- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/331 - శ్రీ మల్లాది విష్ణు గారు, M.L.A., Vijayawada Central Assembly Constituency ది: 8-9-2009న గల లేఖలో అజీత్‌సింగ్ నగర్‌లోని అవామ్-ఈద్‌గా సంక్షేమ సంఘము వారి దరఖాస్తును జతపర్చుచూ రంజాన్ మరియు బక్రీద్ పండుగల సందర్భములో అజీత్‌సింగ్ నగర్‌లోని మున్సిపల్ షాదిఖానా గ్రౌండులో ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున అజీత్‌సింగ్ నగర్‌లోని అవామ్-ఈద్‌గా సంక్షేమ సంఘము వారు రంజాన్ మరియు బక్రీదు పండుగల సందర్భములో అజీత్‌సింగ్ నగర్‌లో వున్న మున్సిపల్ షాధిఖానా గ్రౌండులో ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (Rc.No.G1-1275 / 2010)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.281, తేది: 02-07-2010 నందు వాయిదా వేయడమైనది)

4/332- శ్రీమతి చిలకా సలోమి, 35వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో 35వ డివిజన్‌లో గల ఫ్రైజర్‌పేటలోని నగరపాలక సంస్థ రిజర్వాయరు నిర్మించబడిన కొండపైకి పోవు చిన్న రోడ్డులో డోర్ నెం.6-1/10-1 నుండి 6-1/10-8బి వరకు గల ఈ వీధికి చిలకా మార్తమ్మ వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.24, ది.31-05-2006 గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, 35వ డివిజన్‌లో గల ఫైజర్ పేటలోని నగరపాలక సంస్థ రిజర్వాయరు నిర్మింపబడిన కొండపైకి పోవు చిన్న రోడ్డులో డోర్ నెం.6-1/10-1 నుండి 6-1/10-8బి వరకు గల వీధికి ఎటువంటి పేరు రికార్డుల ప్రకారం లేదు. సదరు రోడ్డునకు చిలకా మార్తమ్మ వీధిగా నామకరణం చేయుటపై సదరు రోడ్డులోని నివాసులు నిరభ్యంతరము తెలిపియున్నారు.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.290 ది.28-12-07లో ఏ విధమైనటువంటి పేర్లులేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు

వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛందముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున ఫైజర్‌పేటలోని నగరపాలక సంస్థ రిజర్వాయరు నిర్మంచబడిన కొండపైకి వెళ్ళు రోడ్డు డోర్ నెం.6-1/10-1 నుండి 6-1/10-8బి వరకు గల వీధికి చిలకా మార్తమ్మ వీధిగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచడమైనది. (ఆర్.సి.జి7-106976 / 10)

5/333- 8వ డివిజన్‌లోని పాత పి. అండ్ టి. కాలనీ వాసులు పార్కు అభివృద్ధి చేయుటకు అవసరమైన పూర్తి మొత్తము రూ.50,000/-లు కంట్రిబ్యూషన్ క్రింద ఏర్పాటు చేసి పార్కునకు "పద్మావతి వి.యం.సి. పార్కు" గా నామకరణము చేయవలసినదిగా కోరినారు.

కావున ఆ పార్కునకు "గుదె పద్మావతి వి.యం.సి. పార్కు" గా నామకరణము చేయు విషయమై కౌన్సిల్ వారి ముందుంచగా కౌన్సిల్ వారి సి.ఆర్. నెం.336, తేది: 1-02-2008 నందు ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది. తదుపరి ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు వారి తీర్మానము నెం.9/10, తేది:18-08-2009 నందు ప్రతిపాదన ఆమోదించుచూ తీర్మానించియున్నారు.

కావున 8వ డివిజన్‌లోని పాత పి.అండ్ టి. కాలనీ నందు గల పార్కునకు "గుదె పద్మావతి వి.యం.సి. పార్కు" గా నామకరణము చేయు విషయమై కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.హెచ్.1-50715/07).

6/334- శ్రీమతి చిలకా సలోమి, 35వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో చిట్టినగర్ నుండి ఎర్రకట్ట వైపు వెళ్ళు మెయిన్ రోడ్డునకు కీ.శే. చిలకా మోజెస్ వీధిగా పేరు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు నెం.7 / 48, ది.30-1-10 గల తీర్మానంలో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, చిట్టినగర్ నుండి ఎర్రకట్ట వెళ్ళు మెయిన్ రోడ్డును ఎర్రకట్ట బైపాస్ / ఫైజర్‌పేట రోడ్డుగా పిలువబడుచున్నది. సదరు రోడ్డుకు ఎటువంటి పేరు రికార్డుల ప్రకారం లేదు. సదరు రోడ్డునకు చిలకా మోజెస్ రోడ్డు గా నామకరణం చేయుటపై ఎటువంటి అభ్యంతరము అక్కడి ప్రజలు వ్యక్తం చేయలేదు మరియు సదరు పేరును అంగీకరించియున్నారు.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.290 ది.28-12-07లో ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛందముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున చిట్టినగర్ నుండి ఎర్రకట్ట వెళ్ళు మెయిన్ రోడ్డునకు చిలకా మోజెస్ వీధిగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.జి7-116024 / 10)

7/335- నగరములో పలు ప్రాంతాలలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణానికి బి.ఓ.టి. బేసిస్‌పై టెండర్లు పిలువటమైనది. వచ్చిన టెండర్లలో స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ వారికి రామ్‌గోపాల్ సత్రం వీధిలో ప్రదేశమును కేటాయించుతూ 8 సంవత్సరములపాటు నిర్వహణ చేసుకొనుటకు ది.31-10-2009న నెం.176 గల కౌన్సిల్ నందు తీర్మానించబడినది.

సదరు స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ వారు తాము ఎరుకుల కులానికి చెందిన పందుల పెంపకముదారునని, పందుల పెంపకము నిషేధించినందు వలన జీవనాధారము కోల్పోయామని, పై ప్రదేశమునకు దగ్గరలో సులభా టాయిలెట్స్ వున్నందున వేరొక ప్రదేశమును యిప్పించవలసినదిగా కోరినందుననూ మరియు ఆ ప్రదేశమునకు దగ్గరలో

సులభా టాయిలెట్సు వున్నవనియూ, కావున ఇతనికి ప్రస్తుతం హోల్‌సేల్ పూల మార్కెట్టు ప్రాంతములో వున్న మరుగుదొడ్లు చాలా పాతవి అయిపోయినందువలన వాటి స్థానములో నూతనముగా మోడరన్ టాయిలెట్సును బి.ఓ.టి. పద్ధతిపై నిర్మించుకొని 8 సంవత్సరముల కాలముపాటు నిర్వహించుకొనుటకు అనుమతించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.F1-132261 / 2009)

8/336- కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ నెం.20445/08/J3, ది.15-12-2009 ద్వారా 1) ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ స్కూల్ టీచర్ల సర్వీసు రూల్స్‌ను జతపర్చి వాటిపై విజయవాడ నగరపాలక సంస్థ నుండి సదరు డ్రాఫ్ట్ రూల్సుపై అభ్యంతరములు స్వీకరించి, రికమండేషన్సును ఏవైననూ ఉన్న యెడల పంపవల్సినదిగా కోరినారు.

I. విజయవాడ నగరపాలక సంస్థ స్కూలు టీచర్లు మరియు హెడ్ మాస్టర్ల కాండక్టు మరియు డిసిప్లిన్ రూల్సు 2009.

II. విజయవాడ నగరపాలక సంస్థ స్కూలు టీచర్ల సర్వీసు (క్లాసిఫికేషను, కంట్రోలు మరియు అప్పీలు) రూల్స్ 2009.

III. ఆంధ్రప్రదేశ్ విజయవాడ నగరపాలక సంస్థ స్కూలు టీచర్ల సర్వీసు రూల్సు 2009.

పైన పేర్కొన్న వాటిని పరిశీలించిన తదుపరి, ఈ క్రింద ఉదహరించిన రిమార్కులు/ రికమండేషన్సును సూచించటమైనది.

I. <u>విజయవాడ నగరపాలక సంస్థ స్కూలు టీచర్లు మరియు హెడ్ మాస్టర్ల కాండక్టు మరియు డిసిప్లిన్ రూల్సు 2009 :</u>

ఏ. రూల్ 2 (vi) నందు ది హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు యొక్క డెఫినేషన్‌ను కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థగా మార్పు చేయవల్సినదిగాను.

బి. సబ్-రూల్ 6 తదుపరి, రూల్-3 నందు, ఈ క్రింద పేర్కొన్న సబ్-రూల్సును అదనముగా చేర్చవల్సినదిగాను.

7. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు లేక ఎడ్యుకేషన్ చట్టానికి సంబంధించిన కాంపిటెంట్ అధారిటీ వారిచే ప్రొహిబిట్ చేయబడిన ఫిజికల్ పనిష్మెంటు లేక ఏ ఇతర పనిష్మెంట్లను ఏ ఒక్క హెడ్‌మాస్టరు లేక టీచరు గాని విధించకూడదు.

8. ఏ ఒక్క హెడ్‌మాస్టరు మరియు టీచరు లేక టీచరుగాని జెండర్ వివక్షత లేక కుల, క్రీడ్ లేక పొలిటికల్ అఫిలియేషను వారి యొక్క డ్యూటీ నిర్వహణ సమయంలో చూపరాదు.

9. ఏ ఒక్క హెడ్‌మాస్టరు లేక టీచరు గానీ, ప్రభుత్వ పాలసీలపైన లేక మున్సిపల్ అడ్మినిస్ట్రేషను డిపార్టుమెంటు లేక ఎడ్యుకేషను డిపార్టుమెంటులపై పబ్లిక్ స్టేట్‌మెంట్లు ఇవ్వరాదు.

10. ఏ ఒక్క హెడ్‌మాస్టరు లేక టీచరు గాని, ముందస్తు అనుమతి / నోటీసును ప్రభుత్వ రూల్సు ప్రకారం లేక ఆదేశముల ననుసరించి పొందకుండా, ప్రొటెస్టు డిమాన్‌స్ట్రేషన్స్ మరియు ఆందోళనల యందు పాల్గొనరాదు.

11. ఏ ఒక్క హెడ్‌మాస్టరు మరియు టీచరు గానీ వారి అసోసియేషన్లు లేక యూనియన్లు / సంబంధిత పార్టీలకు అఫిలియేటెడ్ అయినప్పటికిని పొలిటికల్ యాక్టివిటీస్‌లోను పాల్గొనరాదు.

అఫిలియేషను అనునది, వారి ఉద్యోగమునకు సంబంధించిన సర్వీసు విషయములకు మాత్రమే పరిమితమై ఉండవలయును.

C) రూల్ 5 లోని సబ్-రూల్ (i) మరియు (ii) లో పనిచేయుచున్న ప్రదేశంలో వున్న ఏ స్త్రీ గానీ లేక గర్ల్ స్టూడెంట్‌గా పొందుపర్చవలయును.

2) విజయవాడ నగరపాలక సంస్థ స్కూలు టీచర్ల సర్వీసు (క్లాసిఫికేషన్ కంట్రోలు మరియు అప్పీలు) రూల్సు 2009.

A) రూల్-2 లోని సబ్-రూల్ (iv) ప్రకారముగా అపాయింటింగ్ అధారిటీ అనునది అధారిటీ అప్లికబుల్ అండర్ సెక్షను 137 మరియు 141 of H.M.C. Act 1955 ను విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తింప చేయవలయును.

B) ఈ రూల్సు నందు రూల్-2లోని సబ్-రూల్ (vi) నందలి హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు యొక్క డెఫినేషన్‌ను కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థగా మార్పు చేయవలయును.

C) రూల్-2 లోని సబ్-రూల్ (v) నందలి డిసిప్లినరి అధారిటీ అను డెఫినేషనుకు, కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థగా భావించవలయును

D) రూల్-16 లోని సబ్-రూల్ (ii) లోని అప్పీలు ప్రొవిజనులో చూపిన అధికారి, కమీషనరు మరియు డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను అనుదానికి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థగా మార్పు చేయవలయును.

(3) ఆంధ్రప్రదేశ్ విజయవాడ నగరపాలక సంస్థ స్కూలు టీచర్ల సర్వీసు రూల్సు 2009:

(A) మెథడ్ ఆఫ్ అపాయింట్‌మెంటుకు సంబంధించిన పట్టికలో, రూల్-3, ఫర్ క్లాస్-1 లో చూపబడిన అపాయింటింగ్ అధారిటీ అనుదానికి బదులుగా, కౌన్సిలు విజయవాడ నగరపాలక సంస్థగా చూపవలయును.

(B) క్లాస్-II లో చూపబడిన అపాయింటింగ్ అధారిటీకి బదులుగా స్థాయీ సంఘము, విజయవాడ నగరపాలక సంస్థగా చూపవలయును.

(C) రూలు-3 లోని సబ్-రూలు (iii)కి బదులుగా రూలు-3లో పొందుపర్చిన అపాయింటింగ్ అధికారివలె వుండవలయును.

కమీషనరు మరియు డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను వారు పంపిన వాటికి పై అంశములను కూడా పొందుపర్చవల్సినదిగా సిఫార్సు చేయుటకు లేక అభ్యంతరములున్న చర్చించుటకుగాను కోరుచున్న ఆఫీసు సూచనను చదవటమైనది. (ఈ॰సి.కె3-167725/09)

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

9/337- 7వ డివిజన్ మొఘల్రాజపురం బందెలదొడ్డి వెనుక ప్రాంతముగా వున్న చిన్న సందు పేరు శ్రీమతి చెన్నం పుల్లమ్మ గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. శ్రీ చెన్నం కోటయ్య గారు, శ్రీమతి చెన్నం పుల్లమ్మ గార్లు గత 70 సంవత్సరములుగా ఈ ప్రాంతములో వున్నారు. కావున ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఈ ప్రతిపాదన చేయుచున్నాను. వీరి డోర్ నెం.32-13-9 నుండి 32-13-10/1 వరకు.

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.302, తేది: 06-07-2010 నందు తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది)

శ్రీ కునుకు రాజశేఖర్, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

10/338- మాజీ కార్పోరేటర్ శ్రీ మహదేవు రామారావు గారి పేరును డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నగర్, జక్కంపూడి గ్రామము నందు నిర్మించుచున్న (J.N.N.U.R.M. ఇళ్ళ వద్ద) స్కూలుకు నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

11/339- 14వ డివిజన్ నందు గృహ యజమానులు U.G.D. మరియు వాటర్ కనెక్షన్ల కొరకు డొనేషన్ ఛార్జీలు U.G.D. మరియు వాటర్ అమలుకు ముందే చెల్లించినారు. Water Tank మరియు U.G.D. Sump-cum-Pumping Machine పూర్తి స్థాయిలో మే నెలలో ప్రారంభమయినందున వాటి నెలవారీ ఛార్జీలు జూన్ నుంచి వచ్చే విధంగా మాత్రమే తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

12/340- తేది: 1-2-2008 తీర్మానము నెంబరు: 35/364 ఆమోదించిన ప్రతిపాదనకు విరుద్ధంగా రామలింగేశ్వర నగర్ పాత డంపింగ్ యార్డు నందు నిర్మించుచున్నటువంటి ప్రహరీ ఇతర కట్టడాలను నిలుపుదల చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

13/341- 14వ డివిజన్‌లోని డ్రైన్లు సుమారు 30 సంవత్సరముల క్రితం నిర్మించబడినవి. డివిజన్‌లోని డ్రైన్లు సుమారు అడుగు లోతు నుండి 8 అడుగుల లోతులో ఉండి రోడ్లు విరిగిపోవుచున్నందున తక్షణం డివిజన్‌లోని డ్రైన్ల బాటలు ఎత్తుపెంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

14/342- ఈ క్రింది పేర్లను దిగువ నుదహరించిన వీధులకు నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను. వీరందరూ శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీ కమ్యూనిటీ హాలు నిర్మాణం నిమిత్తం ఒక్కొక్కరు రూ.20,000/-లుపైగా విరాళాలు ఇచ్చినారు. అసోసియేషన్ వారు కూడా ఏకగ్రీవంగా వారి పేర్లు సదరు వీధులకు పెట్టగలందులకు తీర్మానం చేసినారు.

కనుక సదరు వీధులకు వీరి పేర్లను పెట్టుటకు ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) రోడ్డు నెం.1A - ప్లాట్ నెం.46 to 58 వరకు - "వీరమాచనేని రామకృష్ణా రావు వీధి"
2) రోడ్డు నెం.1 - ప్లాట్ నెం.1 to 41 వరకు - "గుత్తికొండ సత్యన్నారాయణ వీధి"
3) రోడ్డు నెం.5 - ప్లాట్ నెం.223 to 243 నుండి 6వ రోడ్డు వరకు - "పరిటాల లక్ష్మీ దామోదర రావు వీధి"
4) రోడ్డు నెం.6 - (ఎడమ నుండి కుడికి) - "అత్తలూరి సత్యన్నారాయణ వీధి"
5) ప్లాట్ నెం.439, నిర్మల అపార్టుమెంటు నుండి రోడ్ నెం.8 వరకు - "భీమనవారి వీధి"

15/343- జవహర్ ఆటోనగర్ వర్కర్సు కాలనీ, నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాలైన మహానాడు రోడ్డు, మురళీనగర్, కానూరు డొంక, కరెన్సీ నగర్‌లలో అందుబాటులో ఉన్నత పాఠశాల లేనందున 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 6వ తరగతిలో ప్రవేశించుట లేదు. ఆటోనగర్‌లో బడి, బయట పిల్లలు ఎక్కువగా వున్నందున డ్రాపౌట్స్‌ను నివారించుటకుగాను, 5వ తరగతి పూర్తి చేసిన ముస్లిం విద్యార్థినులు జిల్లా పరిషత్ పాఠశాల దూరమైనందున చదువు కొనసాగించలేకపోవుచున్నారు.

జవహర్ ఆటోనగర్ ప్రాథమిక పాఠశాలకు అనుబంధముగా ఉన్నత పాఠశాల ఉన్న యెడల పరిసర ప్రాంత పిల్లలు అనేక మంది చదువు కొనసాగించే అవకాశమున్నందున వర్కర్సు కాలనీ ప్రజలు మరియు పాఠశాల పరిసర ప్రాంత తల్లిదండ్రుల అభీష్టం మేరకు ఉన్నత పాఠశాలకు అనుమతి ఇప్పించగలందులకు కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మీసాల రాజేశ్వర రావు, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

16/344- స్థానిక 48వ డివిజన్, పెజ్జోనిపేట, పీటర్ వీధి (ఫిలిం కంపెనీ వీధి దగ్గర), సుమారుగా 40 సంవత్సరములుగా కార్పోరేషన్ స్థలములో నివాసము ఉంటున్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇళ్ళ పట్టాలు లేనందున కనీస సౌకర్యాలు అందనందున ఈ ప్రాంతములో నివాసము ఉంటున్న 15 కుటుంబాలకి ఇళ్ళ పట్టాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

17/345- నగరంలో దోమల నివారణకు డివిజన్స్ వారీగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగానూ, అంటు వ్యాధులు ప్రభలకుండా సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదన.

18/346- 53వ డివిజన్ పరిధిలోని రైల్వే ఖాళీ స్థలాలలో సంవత్సరం పొడవునా మురుగునీరు నిల్వ వుండి, పిచ్చి మొక్కలు పెరిగి వందలాది కుటుంబాలు దోమలతో, విష పురుగులతో, అంటు రోగాల బారినపడి ఇబ్బందులుపడవలసి వస్తున్నది. ఈ స్థలాలు మెరక చేయించి, అభివృద్ధిపరచగలందులకు రైల్వే ఆధికారులతో సంప్రదింపులు జరిపి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదన.

శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

19/347- భవానీపురం నందు గల క్రాంబే రోడ్డుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ దివంగత ప్రముఖ నాయకులు "Sri S.M.A. Khuddus" గారి రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

20/348- ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్, మాజీ దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్, మాజీ కొత్త గుళ్ళ ఛైర్మన్, నగర సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, దుర్గగుడి ట్రస్టీ మెంబర్ వంటి అనేక పదవుల ద్వారా నగర ప్రజలకు సేవలు అందించి, నగరాభివృద్ధికి కృషి చేసిన B.C. నాయకులు కీ.శే. శ్రీ బొట్టా కొండల రావు గారి పేరును 38వ డివిజన్ కొండ ప్రాంతములో పైలా వారి వీధి కీ.శే. మహదేవు రామారావు గారి ఇంటి ఎదురుగా వున్న నగరపాలక సంస్థ హాస్పిటల్‌కు కీ.శే. బొట్టా కొండలరావు హాస్పిటల్‌గా నామకరణము చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ వై. చలపతిరావు, 26వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

21/349- 26వ డివిజన్ నందు గత 25 సంవత్సరముల నుండి డోర్ నెం.1-3/18-1/A నుండి 1-3/18-22 వరకు గల రోడ్డును రాచకొండ వారి వీధిగా స్థానిక ప్రజలు పిలుచుచున్నారు. "రాచకొండ వారి వీధి"గా బోర్డును కూడా పెట్టినారు కావున పైన ఉదహరించిన డోర్ నెంబర్లు గల రోడ్డుకు "రాచకొండ వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

22/350- 26వ డివిజన్ నందు గత 10 సంవత్సరముల నుండి డోర్ నెం.1-4/5A-1A నుండి 1-4/5-6D వరకు వున్న చిన్న వీధికి (ఆర్.కె. పబ్లిక్ స్కూలు వద్ద) పార్థసారధి వీధి చివర క్రాస్ రోడ్డును స్థానిక ప్రజలు "జూలూరి వారి వీధి" గా పిలుచుకొని బోర్డును కూడా ఏర్పాటు చేసుకొని పిలుచుకొనుచున్నారు. కావున సదరు రోడ్డుకు "జూలూరి వారి వీధి" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కోరాడ రామ్మోహన రావు, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

23/351- 24వ డివిజన్‌లో వున్న యస్.వి. రెడ్డి రజక ఉన్నత పాఠశాలకు వున్న మరుగుదొడ్లు టాయిలెట్స్ పాడై విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున యస్.వి. రెడ్డి రజక నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల మరుగుడొడ్లు, టాయిలెట్స్ వెంటనే తగిన రిపేర్లు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

24/352- 24వ డివిజన్‌లో నగరము మొత్తానికి సంబంధించిన స్మశానవాటిక కొనసాగుచున్నది. శవాలను దహనం చేయు ప్లాట్‌ఫారములు అగ్ని వేడికి పూర్తిగా పాడైనవి. అలాగే ప్లాట్‌ఫారమ్‌పై వున్న రేకుల షెడ్డు కూడా వర్షాలకి లీకేజీలు ఏర్పడుచూ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు. కావున 24వ డివిజన్‌లో వున్న నగరపాలక సంస్థ స్మశానవాటిక ప్లాట్‌ఫారమ్‌లు, అక్కడ వున్న రేకుల షెడ్డుకు తగిన రిపేర్లు వెంటనే చేపట్టి పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

25/353-నగరములో దోమలు విపరీతముగా పెరిగినవి. ప్రజలు అనారోగ్యమునకు గురియగుచున్నారు. దోమల నివారణకు ప్రస్తుతము తీసుకుంటున్న చర్యలు, దోమల నిర్మూలనకు ఏ మాత్రం ఉపయోగం లేదు. కనుక ప్రత్యేకముగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమము చేపట్టి నివారణకు చర్యలు తీసుకొనగలరని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

26/354- అజిత్‌సింగ్ నగర్ 54వ డివిజన్‌లో UGD Works కొంత భాగం జరుగలేదు. వెంటనే మొదలుపెట్టి పూర్తి చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

27/355- అజిత్‌సింగ్ నగర్ 54వ డివిజన్‌లో వున్న డోర్ నెం.42-2-1, 42-7-1, Block No.54, 56, 57లు, 54వ డివిజన్ పరిధిలో పొరపాటున కలిపారు. 54వ డివిజన్ మధ్యలో వున్న పై బ్లాక్స్ 53లోకి వెళ్ళినవి. త్వరలో జరుగబోవు కార్పోరేషన్ ఎన్నికలలో పై పొరపాటును సరిచేయగలరు.

28/356- అజిత్‌సింగ్ నగర్ 54వ డివిజన్‌లో వున్న డోర్ నెంబర్లు ఒక పద్ధతి ప్రకారం లేవు, రామకృష్ణాపురంలో దేవినగర్‌లో వున్న డోర్ నెంబర్సు అజిత్‌సింగ్ నగర్‌లో కూడా వున్నవి. వెంటనే సరిచేయగలరు.

29/357- నగరములో ప్రస్తుతము ఇస్తున్న O.A.P., P.H.C., Widows పెన్షన్లు రూ.500/-లు పెంచుతామని గౌరవ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి గారు వాగ్దానము చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గౌరవ రోశయ్య గారిని అమలు చేయాలని తీర్మానముచేసి రాష్ట్ర ప్రభుత్వమునకు లేఖ వ్రాయాలని ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

దిి.04-08-2010 బుధవారము ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

30/358- శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ డివిజను కార్పోరేటరు, రెల్లీస్‌కాలనీలోని యిళ్ల స్థలములను వెంటనే గజమునకు రూ.2-00 చొప్పున రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరిన ప్రతిపాదనపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.195, తేది: 1-7-2010 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరినారు.

ఈ విషయమై గతములో కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం .533, తేది: 8-2-2007 నందు ఈ క్రింద పేర్కొన్న విధముగా తీర్మానించినారు.

"ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ ప్రకారము 100 గజముల స్థలములో నివసించుచున్న ఎలాటీస్‌కు 3% చొప్పున, నాన్-ఎలాటీస్‌కు 8% చొప్పున మరియు 200 గజములలో నివసించుచున్న ఎలాటీస్‌కు 10% చొప్పున, నాన్-ఎలాటీస్‌కు 20% చొప్పున చెల్లించినచో రెగ్యులరైజ్ చేసి పట్టాలు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తీర్మానించడమైనది."

అలాగే కార్పోరేషన్ వారు ప్రతిపాదించిన ఫీజులు వసూలు చేయుచూ సదరు ఆక్రమణలను రెగ్యులరైజ్ చేయుటకు అభ్యంతరము లేదని ప్రభుత్వము వారు వారి మెమో నెం.141/60/K2/2007-4, తేది: 4-2-2008 నందు తెలిపియున్నారు.

సదరు స్థలము R.S.No.169/1B2 చెరువు పోరంబోకుగా నమోదై యున్నది. ఈ ప్రాంతమునకు సంబంధించిన సమగ్ర సర్వే వివరములు తాహశీల్దారు అర్బన్, విజయవాడ నందు వున్నందున పై తెలిపిన కౌన్సిల్ వారి రిజల్యూషన్ మరియు ప్రభుత్వం వారి మెమో ప్రకారము చర్యలు తీసుకొననవలసినదిగా ఈ కార్యాలయము లేఖ నెం.64744/06, తేది:10-5-2010 ద్వారా తాహశీల్దారు, విజయవాడ అర్బన్ వారిని మరియు ఈ కార్యాలయము లేఖ నెం.64744/06, తేది: 10-5-2010, తేది: 19-7-2010 ద్వారా సబ్-కలెక్టరు, విజయవాడ వారిని కోరడమైనది.

కనుక, పటమట రెల్లీస్‌కాలనీలో యిళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ విలువ గజమునకు రూ.2-00 కు తగ్గించు అవకాశము లేదని తెలుపుతూ పై తెలిపిన స్థలము చెరువు పోరంబోకుగా నమోదై యున్నందున రెవెన్యూ డిపార్టుమెంటు వారు తదుపరి చర్యలు తీసుకొనవలసియున్నదని తెలుపుతూ తగు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.G2-64744/06)

31/359- నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి జీతములు షుమారుగా 2009 ఆగస్టు నెల నుండి సరిగా అందకపోవుట వలన ప్రతి నెలా ఉపాధ్యాయులు చాలా యిబ్బంది పడుచున్నారు. దానిపై అనేక ఉపాధ్యాయ సంఘాలు సదరు జీతాలను ప్రస్తుతము చెల్లించుచున్న విధానమునకు బదులుగా 010 పద్దు క్రింద ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించవలసినదిగా కోరుట జరిగినది. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి జీతములు 010 పద్దు క్రింద ట్రెజరీ ద్వారా అన్ని మునిసిపాలిటీలకు యిచ్చుచున్న విధానమును విజయవాడ నగరపాలక సంస్థకు అమలు చేయవలసినదిగా లేఖ వ్రాయుట జరిగినది.

కావున నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి జీతాలను ప్రస్తుతము చెల్లించుచున్న విధానమునకు బదులుగా అన్ని మునిసిపాలిటీలకు చెల్లించుచున్న విధానమును అనగా 010 పద్దు క్రింద ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.B19-145114/09).

32/360- శ్రీమతి కోగంటి విమలకుమారి, 13వ డివిజన్ కార్పోరేటర్ తమ వార్డ్‌లోని శ్రీరామ నగర్‌లో 2వ వీధికి ఏలేశ్వరపు జగన్‌మోహనరాజు గారు C.C. రోడ్డుకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చినందున, సదరు రహదారిలోని నివాసులు సదరు వీధికి మైత్రేయ వీధి - శ్రీరామనగర్‌గా పేరు నామకరణం చేయవలసినదిగా కోరినందున, సదరు వీధికి నామకరణం చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.95 ది.22.5.10 గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు రోడ్డు శ్రీరామనగర్ కాలనీలో 2వ రోడ్డు డెడ్ ఎండ్ రోడ్డు (నార్త్ టు సౌత్) సదరు రోడ్డుకు ఎటువంటి పేరులేదు. డోర్ నెం.40-26-8 టు 40-26-17 వరకు సదరు రోడ్డుకు పై పేరు నామకరణమునకు ఆమోదం తెలిపియున్నారు.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది.28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున 13వ డివిజన్‌లో చంద్రమౌళీపురం, లబ్బీపేటలోని శ్రీరామనగర్‌లోని 2వ రోడ్డు డోర్ నెం.40-26-8 టు 40-26-17 వరకు గల రోడ్డుకు శ్రీరామనగర్ - మైత్రేయ వీధిగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-140188 / 10)

33/361- శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ డివిజన్ కార్పోరేటర్ గారు తన డివిజన్‌లోని డోర్ నెం.68-2-14 నుండి 68-2-19/2 వరకు గల వీధికి నల్లూరు సుబ్బారావు వీధిగా నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నందున సదరు వీధికి నల్లూరు సుబ్బారావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.175, ది.1.7.10 గల తీర్మానంలో తదుపరి సమావేశంలో వుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు వీధికి అనగా డోర్ నెం.68-2-14 నుండి 68-2-19/2 వరకు గల వీధికి ఎటువంటి పేరు లేదు. సదరు రోడ్డు పటమటలోని నల్లూరు వారి వీధికి తూర్పు వైపున క్రాస్ రోడ్డు అయివున్నది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది.28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున 12వ డివిజన్‌లోని డోర్ నెం.68-2-14 నుండి 68-2-19/2 వరకు గల వీధికి నల్లూరు సుబ్బారావు వీధిగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-140187/10)

34/362- శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ డివిజన్ కార్పోరేటర్ గారు తన డివిజన్‌లోని డోర్ నెం.64-3-1 నుండి 64-3-17, 63-1-5 నుండి 63-1-7, 63-2-6, 64-5-1 నుండి 64-5-5 వరకు గల వీధికి గతంలో పేరు లేనందున సదరు వీధికి కొమ్మ పూర్ణచంద్రరావు వీధిగా నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నట్లు, సదరు వీధికి కొమ్మ పూర్ణచంద్రరావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.176, ది.1.7.10 గల తీర్మానంలో తదుపరి సమావేశంలో వుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, డోర్ నెం.లు 63-1-5 నుండి 63-1-7, 64-3-1 నుండి 64-3-17, 64-5-1 నుండి 64-5-5 వరకు గల వీధికి ఎటువంటి పేరు లేదు. సదరు ఏరియాను పటమటలంక ఏరియాగా పిలువబడును.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది.28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున పటమటలంకలోని డోర్ నెం.లు 63-1-5 నుండి 63-1-7, 64-3-1 నుండి 64-3-17, 64-5-1 నుండి 64-5-5 వరకు గల వీధికి కొమ్మ పూర్ణచంద్రరావు రోడ్డుగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-140187-1 / 10)

35/363- శ్రీ మీసాల రాజేశ్వరరావు, 48వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో C.K.రెడ్డి రోడ్డులో నూతనంగా నిర్మించిన 4 లైన్ల బ్రిడ్జి ప్రక్కన వున్న బస్ షెల్టర్ వెనుక భాగంలో వున్న ఖాళీ స్థలంలో మాజీ డిప్యూటీ మేయర్ మీసాల రాజారావు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.215 ది .2.7.10 గల తీర్మానంలో ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు స్థలము C.K.రెడ్డి రోడ్డులోని మీసాల రాజారావు బ్రిడ్జి ప్రక్కన వున్నది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం C.K.రెడ్డి రోడ్డు 80 అడుగులు, ప్రస్తుతం సదరు రోడ్డు విస్తీర్ణం 88 అడుగులు.

సదరు స్థలంలో విగ్రహం ఏర్పాటుకు జి.ఓ.నెం.55 ది.8.4.03 ప్రకారం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసివున్నది.

కావున C.K.రెడ్డి రోడ్డులోని మీసాల రాజారావు బ్రిడ్జి ప్రక్కన బస్ షెల్టర్ వెనుక వున్న స్థలంలో మీసాల రాజారావు గారి విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల కమిటీ ఆమోదంనకు లోబడి అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-140142 - 2 /10)

36/364- శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో బలహీన వర్గాల నాయకులు మహాత్మ జ్యోతిరావ్‌పులే విగ్రహం ఏర్పాటుకు రైల్వే స్టేషన్ రోడ్డులోని ఏలూరు కాలువ వంతెన సెంటర్ (నాలుగు రోడ్ల కూడలి)లో గానీ సాంబమూర్తి రోడ్డులోని చిట్టూరి విశ్వేశ్వరరావు పార్క్ సెంటర్ (నాలుగు రోడ్ల కూడలి)లో గాని స్థలం కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.219 ది.2.7.10 గల తీర్మానంలో ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, సదరు విగ్రహం ఏర్పాటుకు సాంబమూర్తి రోడ్డు మరియు నారాయణ స్వామి హోటల్ రోడ్డు జంక్షన్‌లో స్థలం ప్రతిపాదించడమైనది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం సదరు రోడ్డు 80 అడుగులు, ప్రస్తుతం సదరు రోడ్డు 60 అడుగులుగా వున్నది.

సదరు విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసివున్నది.

కావున సాంబమూర్తి రోడ్డు మరియు నారాయణస్వామి హోటల్ రోడ్డు జంక్షన్‌లో మహాత్మ జ్యోతిరావ్‌పులే విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదంనకు లోబడి అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-140142-1 /10)

37/365- శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో 36వ డివిజన్‌లో ఈ క్రింద తెలిపిన వీధి పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

| Sl.No. | Door No. | Name of Street |
|---|---|---|
| 1 | 8-5-1 to End | తెత్రా స్వామి పిళ్ళై వీధి |
| 2 | 8-6-1 to end | లక్ష్మయ్య వీధి |
| 3 | 8-7-1 to end | గౌస్ మొహిద్దీన్ వీధి |
| 4 | 8-8-1 to end | ఉమర్ అలీషా వీధి |
| 5 | 8-9-1 to end | మహాలక్ష్మీ గుడి వీధి |
| 6 | 8-10-1 to end | అబ్దుల్ రజాక్ వీధి |
| 7 | 8-11-1 to end | నారాయణ స్వామి వీధి |
| 8 | 8-12-1 to end | బడేసాహెబ్ వీధి |
| 9 | 8-13-1 to end | కట్టావారి వీధి |
| 10 | 8-14-1 to end | కొప్పులవారి వీధి |
| 11 | 8-15-1 to end | ఏనుగుల వారి వీధి |
| 12 | 8-16-1 to end | మధిర వారి వీధి |
| 13 | 8-17-1 to end | ఇస్మాయిల్ వీధి |
| 14 | 8-18-1 to end | విశ్వగురు నూతలవారి వీధి |
| 15 | 8-19-1 to end | పెద్ద సత్తార్ వీధి |
| 16 | 8-22-1 to end | గాంధీబొమ్మ రోడ్డు |
| 17 | 8-26-8 to end | ఆబోతుల అప్పన్న పాకలు |
| 18 | 8-27-15 to end | ఆబోతుల అప్పన్న పాకలు |
| 19 | 8-28-15 to end | ఆబోతుల అప్పన్న పాకలు |
| 20 | 8-29-1 to end | చెన్నూరి జోగయ్య వీధి |
| 21 | 8-29/1-1 to end | అంబేద్కర్ హిల్ ఏరియా రెల్లి కాలనీ |
| 22 | 8-30-1 to end | అంబేద్కర్ కాలనీ రోడ్డు |
| 23 | 8-31-1 to end | కర్రె శ్రీరాముల వీధి |
| 24 | 8-32-1 to end | అంబేద్కర్ కాలనీ రోడ్డు |
| 25 | 8-33-1 to end | మాణికొండ సూర్యవతి రోడ్డు |
| 26 | 8-34-1 to end | రెహ్మాన్ వీధి |
| 27 | 8-33-90 to end | సుందరయ్య కాలనీ |

ఇందుపై కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.197 ది.2.7.10 గల తీర్మానంలో ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది వీధి పేర్ల వరుస నెం.1 నుండి 11 మరియు 26 వరకు గల పేర్లు ఆఫీసు రికార్డుల ప్రకారం సరిపోయినవి. వీధి పేర్లు వరుస నెం.12 నుండి 25 మరియు 27 వరకు గల పేర్లు రికార్డుల ప్రకారం సరిపోవుట లేదు. అయితే పై వీధి పేర్ల వరుస నెం.లు 12 నుండి 25 మరియు 27 వరకు వున్న వీధి పేర్లపై ఎటువంటి అభ్యంతరములు వచ్చియుండలేదు..

కావున పైన తెలిపిన విధంగా సదరు డోర్ నెంబర్లతో వీధి పేర్ల బోర్డులు ఏర్పాటు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-140144/10)

38/366- విజయవాడ నగరంలో వివిధ డివిజన్స్‌లో, సెంటర్స్‌లో డా. బి .ఆర్.అంబేద్కర్ గారు మరియు దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహాల ఏర్పాటుకు ఈ క్రింది తెలిపిన విధంగా ప్రతిపాదించియున్నారు.

| క్రమ సం. | కార్పోరేటర్ పేరు డివిజన్ నెం. | విగ్రహం ఏర్పాటు చేయు సెంటర్ | కౌన్సిల్ తీర్మానం | వివరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ డివిజన్ కార్పోరేటర్. | నైజాంగేటు సెంటర్‌లో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుట | 183, Dt.1-7-10 | యిందుపై తెలియజేయునది నైజాంగేటు రోడ్డు మరియు కంసాలిపేట రోడ్డు కార్నర్‌లో స్కెచ్‌లో చూపిన విధంగా డా. బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం కాంస్య విగ్రహమునకు ఆల్ యిండియా SC ST రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు అదే స్థలంలో యిదే ప్రాంతంలో విగ్రహం ఏర్పాటుకు కోరియున్నారు. కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు ఉంచడమైనది. |
| 2 | శ్రీ అడపా శేషగిరి, 22వ డివిజన్ కార్పోరేటర్. | నెహ్రూనగర్ డొంక రోడ్డు మొదటి భాగంలో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | 179, Dt.1-7-10 | యిందుపై తెలియజేయునది సదరు స్థలం నెహ్రూనగర్ డొంక, కృష్ణలంకలో ఉన్నది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం నెహ్రూనగర్ డొంక రోడ్డు 40 అడుగులు అయితే ప్రస్తుతం వెడల్పు 22'-0" ఉన్నది. కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు ఉంచడమైనది. |
| 3 | శ్రీ అడపా శేషగిరి, 22వ డివిజన్ కార్పోరేటర్. | నల్లగేటు సెంటర్ డౌన్‌లో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | 180, Dt.1-7-10 | యిందుపై తెలియజేయునది సదరు స్థలం నల్లగేటు సెంటర్ కృష్ణలంకలో NH-9 ప్రక్కన ఉన్నది. |
| 4 | శ్రీమతి సుఖమంచి శైలజ, 34వ డివిజన్ కార్పోరేటర్. | బైపాస్ రోడ్డు సర్కిల్ (సితార సెంటర్) మధ్యలో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | 230, Dt.2-7-10 | యిందుపై తెలియజేయునది సదరు స్థలం గొల్లపూడి బైపాస్ రోడ్డు మరియు అంబేద్కర్ రోడ్డు జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్‌లో ఉన్నది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం సదరు రెండు రోడ్లు 200 అడుగులు మరియు 80 అడుగులుగా ఉన్నవి. గొల్లపూడి బైపాస్ రోడ్డు R&B శాఖ వారికి చెందినది. |
| 5 | శ్రీమతి చిలకా సలోమి, 35వ డివిజన్ కార్పోరేటర్. | చిట్టినగర్ సెంటర్ నందు శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | 242, Dt.2-7-10 | యిందుపై తెలియజేయునది సదరు స్థలం చిట్టినగర్ సెంటర్‌లో టన్నల్ రోడ్డు KT రోడ్డు కార్నర్‌లో ఉన్నది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం సదరు రోడ్లు వెడల్పు 100 అడుగులు. టన్నల్ రోడ్డు R&B శాఖకు సంబంధించినది. |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 6 | శ్రీ యాదల శ్రీనివాసరావు, 44వ డివిజన్ కార్పోరేటర్. | సత్యనారాయణపురం G.V.S.S. శాస్త్రి పార్కు వద్ద కార్పోరేషన్ స్థలంలో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | 243, Dt.2-7-10 | యిందుపై తెలియజేయునది సదరు స్థలం BRTS రోడ్డు మరియు రైల్వే క్వార్టర్స్ రోడ్డు ఫుడ్ జంక్షన్ వద్ద ఉన్నది. సదరు రోడ్డులో ట్రాఫిక్ ఎక్కువగా ఉండి BRTS రోడ్డు, శివాలయం రోడ్డు, భగత్‌సింగ్ రోడ్డు, లేబర్ ఆఫీసు రోడ్డు, రైల్వే క్వార్టర్స్ రోడ్డు ట్రాఫిక్ ఎక్కువగా ఉండును. మరియు BRTS రోడ్డు వర్కు యింకా జరుగుచున్నది. విగ్రహం ఏర్పాటు చేయు స్థలం వద్ద ట్రాఫిక్ దృష్ట్యా స్పే్ల ఏర్పాటు చేయవలసియున్నది. సదరు విగ్రహం BRTS రోడ్డు మరియు రైల్వే క్వార్టర్స్ రోడ్డు కార్నర్ వద్ద ఏర్పాటు చేయుట సమంజసం కాదని తెలియజేయడమైనది. |
| 7 | శ్రీ ఐలాపురం వెంకయ్య (Member of Legislative Council) | అలంకార్ సెంటర్‌లో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ తీర్మానం నెం.4/32, తేది: 10-11-09. | యిందుపై తెలియజేయునది సదరు స్థలం అలంకార్ సెంటర్ వద్ద 3 రోడ్లు జంక్షన్ అయి ఉన్నది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం ప్రధాన రోడ్డు అయిన సాంబమూర్తి రోడ్డు 80'-0'' అడుగులు. ప్రస్తుతం సదరు రోడ్డు వెడల్పు 80'-0'' అడుగులుగా ఉన్నది. |
| 8 | శ్రీ సిరిపురపు ఫిలిప్స్, గ్రిటన్, డిప్యూటీ మేయరు | రాజరాజేశ్వరి పేట ఎర్రకట్ట మెట్ల దగ్గర శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | 296, Dt.6-7-10 | యిందుపై తెలియజేయునది సదరు స్థలం ఎర్రకట్ట డొంక సైడు మెట్ల దగ్గర ఉన్నది. పాత RR పేటలో మెయిన్‌రోడ్డు ప్రక్కన ఉన్నది. సదరు మెయిన్ రోడ్డు మాస్టర్ ప్లాన్ రోడ్డు కాదు. |
| 9 | శ్రీ మీసాల రాజేశ్వరరావు, 48వ డివిజన్ కార్పోరేటర్. | CK రెడ్డి రోడ్డు సెంట్రల్ వేర్‌హౌస్ ప్రక్కన పార్కులో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | 214, Dt.2-7-10 | యిందుపై తెలియజేయునది సదరు స్థలం CK రెడ్డి రోడ్డు సెంట్రల్ వేర్‌హౌస్ దక్షిణం వైపున పార్కులో ఉన్నది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం CK రెడ్డి రోడ్డు వెడల్పు 80'-0'' అడుగులు. ప్రస్తుతం సదరు రోడ్డు వెడల్పు 80'-0'' అడుగులుగా ఉన్నది. |
| 10 | శ్రీ సామంతపూడి నరసరాజు, 46వ డివిజన్ కార్పోరేటర్. | స్థానిక అంబేద్కర్ కాలనీ, ఏలూరు కాలువ కట్ట ప్రక్కన చిన్న ఉద్యానవనంలో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయుట | ఎటువంటి తీర్మానము లేదు. | యిందుపై తెలియజేయునది సదరు స్థలం గవర్నమెంటు ప్రెస్ ఎదురు ఏలూరు కాలువ కట్టపై అంబేద్కర్ కాలనీ వద్ద పార్కులో ఉన్నది. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం సదరు ప్రక్క రోడ్డు 60'-0'' అడుగులు. ప్రస్తుతం సదరు రోడ్డు 60'-0'' అడుగులుగా ఉన్నది. |

పైన తెలిపిన ఏరియాలలో విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసి ఉన్నది.

కావున, పైన తెలిపిన ఏరియాలలో శ్రీడా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదమునకు లోబడి అనుమతి వాటిపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్‌సి.జి7-140142 - 3 / 10)

39/367- శ్రీమతి పెన్మెత్స దుర్గాభవానీ, 53వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో రోడ్డు విస్తరణలో భాగంగా, G.S.రాజు రోడ్డు N.R.P రోడ్డు, శివాజీ కెఫ్ రోడ్డు, క్రాంబ్వే రోడ్డు మొదలయిన వాటిని విస్తరించిన సందర్భంగా స్థలాలు కోల్పోయిన యజమానులకు కొంత మందికి నేటికి నగరపాలక సంస్థ ఇచ్చే రాయితీలు ఇవ్వబడలేదని వారు కోల్పోయిన స్థలాన్ని బట్టి వారికి రాయితీ, నష్టపరిహారం ఇప్పించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.223 ది.2.7.10 గల తీర్మానంలో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, రోడ్డు విస్తరణ సందర్భముగా స్థలాలను స్వచ్ఛందంగా అప్పగించిన స్థల యజమానులకు జి.ఓ.నెం.283, ది.1-4-2008 ప్రకారం పొందు ఉపయోగాలు అన్నియు వారి అభ్యర్థనల ప్రకారం నగరపాలక సంస్థ వారిచే వారికి కల్పించబడినది. సదరు రోడ్డులలోని స్థల యజమానులు కూడా ఆ ప్రయోజనములు అర్జీ దాఖలుచేసి పొందవచ్చును.

పై రిమార్కులతో వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది.

(ఆర్.సి.జి7-140145/10)

40/368- శ్రీ యాదల శ్రీనివాసరావు, 44వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో సత్యనారాయణపురం 44వ డివిజన్‌లో ఉన్న పున్నయ్యకాలనీలోని 3వ రోడ్డులో మొట్టమొదటగా గండూరి రాధాకృష్ణమూర్తి గారు యింటి నిర్మాణము చేసుకొని నివాసం ఉంటున్న దృష్ట్యా అందరికీ గండూరి వారి కుటుంబ సభ్యులు స్థానికులందరికీ పరిచయం దృష్ట్యా సదరు వీధికి "గండూరి వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా స్థానికులు కోరుచున్నట్లు ప్రతిపాదించి యున్నారు.

యిందుపై కౌన్సిల్ వారు నెం.224, తేది: 2-7-2010 ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశంలో ఉంచవలసినదిగా తీర్మానించి యున్నారు.

యిందుపై తెలియజేయునది సదరు దారి పున్నయ్యకాలనీలో 3వ దారిగా ఉన్నది. సదరు దారికి ఎటువంటి పేరు లేదు. గండూరి కుటుంబ సభ్యులు, ప్రతిపాదన చేసిన వారికి సంబంధించిన వారు కాదు. మరియు సదరు పేరుపై విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఎటువంటి అభ్యంతరములు వచ్చి యుండలేదు.

కావున, 44వ డివిజన్‌లోని పున్నయ్యకాలనీలోని 3వ లేన్‌కు "గండూరి వారి వీధి" గా నామకరణం చేయడముపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (Rc.G7-140146/10)

41/369- శ్రీమతి T.D.V. నాగలక్ష్మి, 47వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో N.R.P.రోడ్డు మరియు G.S.రాజు రోడ్డు వెడల్పు చేయునప్పుడు ఇళ్ళ యజమానుల వద్ద 5 అడుగుల స్థలమును కార్పోరేషన్ వారు తీసుకొనుట జరిగినది. వీరిలో చాలా మంది స్వచ్ఛందంగా ఇవ్వడమువలన వారికి కూడా ఇతర ప్రాంతాల వారికి ఇచ్చిన విధంగా బాండ్స్ ఇవ్వవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.246 ది.2.7.10 గల తీర్మానంలో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

ఇందుపై తెలియచేయునది, విజయవాడ నగరపాలక సంస్థ వారు స్థలాలు స్వచ్ఛందంగా అప్పగించిన వారికి జి.ఓ.నెం.281 ది.1.4.08 లో జారీ చేసిన రూల్స్ ప్రకారం TDR బాండ్స్ వారి అభ్యర్థనల ప్రకారం జారీ చేయడమైనది. N.R.P. రోడ్డు మరియు G.S.రాజు రోడ్డు భవన యజమానులు సదరు ప్రయోజనాలను కూడా అర్జీపై పొందవచ్చును.

పై రిమార్కులతో కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి7-140147/10)

42/370- శ్రీమతి తాడి శకుంతల, గౌ. మాజీ మేయరు గారు తమ ప్రతిపాదనలో మొగల్రాజపురం, 7వ డివిజన్‌లోని బందెలదొడ్డి సెంటర్ నందు వున్న మెటర్నిటీ సెంటర్‌కు శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పోరేషన్ మెటర్నిటీ సెంటర్‌గా నామకరణం చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.298 ది.6.7.10 గల తీర్మానంలో ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది మొగలరాజపురంలోని బందెలదొడ్డి సెంటర్‌లో నేల అంతస్తులో నగరపాలక సంస్థ వైద్యశాలగా ప్రస్తుతం వున్నది.

కావున మొగల్‌రాజపురంలో బందెలదొడ్డి సెంటర్‌లో నేల అంతస్తులో వున్న నగరపాలక సంస్థ వైద్యశాల పేరును "డా॥వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ విజయవాడ నగరపాలక సంస్థ మెటర్నిటీ సెంటర్" గా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-140189 / 10)

43/371- శ్రీమతి తాడి శకుంతల, గౌ.మాజీ మేయరు గారు మొగల్‌రాజపురం, బందెలదొడ్డి వెనుక వున్న చిన్న సందులో శ్రీమతి చెన్నం కోటయ్య గారు మరియు శ్రీమతి చెన్నం పుల్లమ్మ గారు గత 70 సంవత్సరములుగా ఆ ప్రాంతాలలో వున్నందున, సదరు చిన్న వీధికి డోర్ నెం.32-13-9 టు 32-13-10/1 వరకు శ్రీమతి చెన్నం పుల్లమ్మ వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.302 ది.6.7.10 గల తీర్మానంలో తదుపరి సమావేశములో వుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు ఏరియాలోని డోర్ నెం.32-13-9 నుండి 32-13-10/1 వరకు గల రోడ్డుకు ఎటువంటి పేరు లేదు. సదరు ఏరియాను బందెలదొడ్డి సెంటర్ గా పిలువబడుచున్నది. ఈ రోడ్డును కలుపు మెయిన్ రోడ్డు బోయపాటి మాధవరావు వీధి మరియు ఉత్తరంవైపు రోడ్డు గుమ్మడివారి వీధిగా వున్నది.

ఇందుపై గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.290 ది.28.12.07లో ఏ విధమయినటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతో పాటు, ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల, వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున 7వ డివిజన్‌లోని డోర్ నెం.32-13-9 నుండి 32-13-10/1 వరకు గల రోడ్డునకు శ్రీమతి చెన్నం పుల్లమ్మ వీధిగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-140187 / 10)

44/372- శ్రీ వై.చలపతి రావు, 26వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో తన డివిజన్‌లో పార్థసారథి వీధికి చివర R.K. పబ్లిక్ స్కూలు క్రాస్ నుండి ఉత్తరం వైపున వున్న చిన్న రోడ్డుకు డోర్ నెం.1-4/5-25ఎ నుండి 1-4/5-25ఎ/5 వరకు మరియు 1-4/5-25/బి వరకు వున్న రోడ్డుకు P.L.రెడ్డి రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.5/6 ది .18.8.09 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు రోడ్డు చిన్న దారిగా వున్నది. పార్థసారథి రోడ్డు ప్రక్కగా వున్నది. సదరు రోడ్డు డోర్ నెం.1-4/5-25ఎ నుండి 1-4/5-25ఎ/5 వరకు మరియు 1-4/5-25/బి లో వున్నది. సదరు రోడ్డుకు P.L.రెడ్డి రోడ్డుగా నామకరణం చేయుటపై ఎటువంటి అభ్యంతరములు వచ్చియుండలేదు.

కావున 26వ డివిజన్‌లోని డోర్ నెం.1-4/5-25ఎ నుండి 1-4/5-25ఎ/5 వరకు మరియు 1-4/5-25/బి వరకు గల రోడ్డునకు P.L.రెడ్డి రోడ్డుగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-140800 / 10)

45/373- నగరంలో క్రింద తెలిపిన డివిజన్స్ / ఏరియాలలో దివంగత డా. వై .ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాల ఏర్పాటుకు ప్రతిపాదించడమైనది.

| క్ర.సం. | కార్పోరేటర్ పేరు డివిజన్ నెం. | విగ్రహం ఏర్పాటు ఏరియా | కౌన్సిల్ తీర్మానం | వివరములు |
|---|---|---|---|---|
| 1 | శ్రీ ఖాధర్, 27వ డివిజన్ కార్పోరేటర్ . | క్రాంబే రోడ్డులోని స్వాతి థియేటర్ ఎదురు | -- | ప్రతిపాదించిన విగ్రహం స్థలం క్రాంబే రోడ్డు సెంట్రల్ డివైడర్‌లో స్వాతి థియేటర్ ఎదురుగా వున్నది. సదరు రోడ్డు జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం 100 అడుగులు. ప్రస్తుతం 100 అడుగులు వెడల్పు వున్నది. |
| 2. | శ్రీమతి మల్లికా బేగం, గౌ.మాజీ మేయరు గారు | 40వ డివిజన్‌లోని గణపతిరావు రోడ్డులో డివైడర్ ఆనుకొని | -- | ప్రతిపాదించిన విగ్రహం స్థలం కస్తూరి సీతారామయ్య స్కూలు వద్ద గణపతి రావు రోడ్డులోని సెంట్రల్ డివైడర్ వద్ద వున్నది. సదరు రోడ్డు ZDP ప్రకారం 80 అడుగులు, ప్రస్తుతం రోడ్డు 80 అడుగులు వున్నది. |

పైన తెలిపిన ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి ఆధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసియున్నది.

కావున పైన తెలిపిన ప్రదేశాలలో దివంగత డా. వై .ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు, Ex-C.M. విగ్రహాల ఏర్పాటుపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి7-140142-4 / 10)

46/374- నూజివీడు రోడ్డు, పాయకాపురం గ్రామ సర్వే నెం.50/2 నందు S.C. బాలిక వసతి గృహాము నిర్మించుటకై 2005వ సంవత్సరములో నగరపాలక సంస్థ వారు తమ స్థలము 416 చ.గజములు తీసుకుని ప్రత్యామ్నాయముగా ప్రక్కనే సర్వే నెం.50/1 నందు గల 416 చ.గజముల మునిసిపల్ స్థలమును ఇచ్చియున్నారనియు కనుక సదరు స్థలము రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా శ్రీ చలమలసెట్టి హేమంత కుమార్ మరియు ఫణికుమార్ గార్లు కోరియున్నారు.

ఇందుపై టౌన్ సర్వేయరు గారు తమ నివేదికయందు అర్జీదారుల స్థలము సర్వే నెం.50/2 నందు 416.41 చ.గజముల స్థలములో S.C. బాలికల హాస్టలు నిర్మించబడియున్నదనియు, అర్జీదారులు ప్రత్యామ్నాయముగా కోరుచున్న సర్వే నెం.50/1 నందలి 416.41 చ.గజముల మున్సిపల్ స్థలము ఖాళీగా వున్నదని తెలిపియున్నారు.

అర్జీదారు కోరిన విధముగా ఎక్చేంజ్ డీడ్ ద్వారా స్థలము అప్పగించుటకు ప్రభుత్వము వారి అనుమతి కోరుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచగా కౌన్సిల్ వారు నెం.326 ది.6.7.10 గల తీర్మానంలో పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, ఆర్.ఎస్.నెం.50/2(P)లో 416.41 చ.గ.ల స్థలము ఎస్.సి.మహిళా హాస్టల్ వారి ఆధీనంలో వున్నది మరియు ఆర్.ఎస్. నెం.50/1(P)లో 416.41 చ.గ.ల స్థలము ధరఖాస్తుదారుని స్వాధీనములో వున్నది. సదరు రెండు స్థలాలను 2005లో ఎక్చేంజి ద్వారా బదాలాయించినట్లు, అయితే తమ పేరున గిఫ్ట్ డీడ్ ద్వారా బదలాయింపు జరిగియుండలేదని ధరఖాస్తుదారు తెలిపియున్నారు. సదరు స్థలము గిఫ్ట్ డీడ్ ద్వారా తన పేరున బదలాయించవలసినదిగా కోరివున్నారు. ఇందుకు సంబంధించిన రికార్డులు దొరికియుండలేదు. టౌన్ సర్వేయరు తన రిమార్కులలో ఆర్.ఎస్.నెం.50/1 పాయికాపురంలోని స్థలము బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాల కేటాయింపు గురించి విజయవాడ నగరపాలక సంస్థ వారు ఎక్వైరు చేసియున్నారు. మరియు ఆర్.ఎస్.నెం.50/2లోని స్థలము సర్వే రికార్డుల ప్రకారం ప్రయివేట్ వ్యక్తులదయినది. ప్రయివేటు వ్యక్తులకు చెందిన ఆర్.ఎస్.నెం.50/2(పి) పాయకాపురంలోని 416.41 చ.గ.ల స్థలములో ఎస్.సి.మహిళా హాస్టల్ భవనం ఇప్పటికే వున్నది. టౌన్ సర్వేయర్చే రూపొందించి స్కెచ్ పరిశీలన నిమిత్తం వుంచడమైనది.

కావున పై రిమార్కులతో కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-158058/08)

47/375- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మురికివాడలలోని 49వ డివిజన్ నుండి 59వ డివిజన్ వరకు గల పాఠశాలలకు మౌళిక సదుపాయములు కల్పించుటకుగాను రూ.71,09,600/-లు అంచనా ఖర్చును వినియోగించుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవటమైనది. (ఆర్.సి.కె2-290005/07)

48/376- శ్రీ కలపాల అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మరియు 3వ డివిజన్ కార్పోరేటర్ గారు 3వ డివిజన్లో గల అమ్మ కళ్యాణ మంటపము దగ్గర నుండి రమేష్ బాబు హాస్పటల్ వరకు గల రోడ్డునకు కీ.శే. శ్రీ దేవినేని గాంధీ వీధిగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు నెం.9/37 ది .10.11.09 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

3వ డివిజన్లో గల అమ్మ కళ్యాణ మంటపము దగ్గర నుండి రమేష్ హాస్పిటల్ వరకు గల రోడ్డును I.T.I. రోడ్డుగా పిలువబడుచున్నది. నగరపాలక సంస్థ వారిచే ఆ విధంగా బోర్డులు ఏర్పాటు చేయబడినవి. విజయవాడ బేస్ మ్యాప్ ప్రకారం సదరు రోడ్డు పేరు I.T.I. రోడ్డు మరియు ఆచార్య రంగా రోడ్డుగా వున్నది.

పై రిమార్కుల ప్రకారం దీన్పై ఒక నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి7-104370/10)

49/377- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.248, ది.07-07-2010లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు కరువు భత్యము రివైజ్డ్ పే స్కేల్సు 2005 నందు 60.288% నుండి 73.746% వరకు, రివైజుడ్ పే స్కేల్సు 2010 నందు 9.416% నుండి 16.264% వరకు ది.01-01-2010 నుండి పెంచుతూ ది.01-01-2010 నుండి 30-06-2010 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు 01-07-2010 నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓ. ను రికార్డు చేయు నిమిత్తముగా వుంచడమైనది. (Rc.C1-111204/2010)

50/378- ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు ది.29.5.10 గల సమావేశములో ఈ క్రింద తెలిపిన ఏరియాల విగ్రహాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆమోదించియున్నారు. సదరు విగ్రహాల ఏర్పాటు చేయు ఏరియాల వివరాలు రిమార్కులతో ఈ క్రింది విధంగా వుంచడమైనది.

| వ. నెం. | కార్పోరేటర్ పేరు | విగ్రహం | విగ్రహం ఏర్పాటుచేయు స్థలం | ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ తీర్మానం నెం. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీమతి మల్లికా బేగం | డా\|\| వై.యస్. రాజశేఖర్ రెడ్డి | రైల్వే గోడ అనుకొని పంజా సెంటర్ | 97 ది.29.5.10 | పంజా సెంటర్‌లో BRP రోడ్డు మార్జిన్, రైల్వే కాంపౌండ్ వాల్ వద్ద, మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల రోడ్డు, ప్రస్తుతం 60 అడుగులు వున్నది. |
| 2. | శ్రీమతి మల్లికా బేగం | శ్రీ మౌలానా అబ్దుల్ కలాం అజాద్ | మౌలానా అజాద్ సెంటర్‌లో వెస్ట్ బుకింగ్ రైల్వే స్టేషన్ దగ్గర | 99 ది.29.5.10 | మౌలానా అజాద్ రోడ్డు సెంటర్, BRP రోడ్డు వెస్ట్ బుకింగ్ రైల్వే స్టేషన్ వద్ద మాస్టర్ ప్లాన్ ప్రకారం BRP రోడ్డు 60 అడుగులు ప్రస్తుతం 60 అడుగులు వున్నది. |
| 3. | శ్రీ నూకల నాగేశ్వరరావు | డా\|\| వై.యస్. రాజశేఖర్ రెడ్డి | ఊర్మిళా నగర్ పార్కు సెంటర్‌లో పార్కు గోడ దగ్గర | 101 ది.29.5.10 | ఊర్మిళా సుబ్బారావు నగర్ పార్కు సెంటర్‌లో లే-అవుట్ ఎల్.పి.నెం.19/85 నందు వున్న స్థలము రోడ్డు వెడల్పు 40 అడుగులు |

పై విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసివున్నది.

కావున పైన తెలిపిన ఏరియాలలో ఆయా విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదంనకు లోబడి అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి7-130983/10)

51/379- విజయవాడ నగరములో ప్రస్తుతము ప్రధాన సమస్యలలో ట్రాన్స్‌పోర్టేషన్ (ప్రయాణ సదుపాయము) సమస్య ఒకటిగా యున్నది. నగర జనాభా పెరుగుచున్నది. ట్రాఫిక్ జటిలమవుతున్నది మరియు నగరము ప్రధానముగా కృష్ణానది నుండి ఏర్పడిన మూడు కాలువల ( బందరు, రైవస్, ఏలూరు) పొడవునా అభివృద్ధి జరిగియున్నది. ఈ కాలువలు ఇరు ప్రక్కల అభివృద్ధి అయిన ప్రాంతములను కలుపుటకు కాలువలు అవరోధముగా నిలిచినవి. ఇందువలన నగరములో గల వివిధ ప్రాంతముల ప్రయాణ సదుపాయము ( కనెక్టివిటి ) దెబ్బతిని ఉన్నది. కావున ఈ సమస్యలను పరిష్కరించు నిమిత్తము తగు సూచనలు చేయుటకు కన్సల్టింగ్ ఇంజనీరింగ్ సర్వీసెస్, న్యూఢిల్లీ వారికి సమగ్రముగా ట్రాన్స్‌పోర్టేషన్ మరియు ట్రాఫిక్ సమస్యలను పరిశీలించి నివేదిక సమర్పించుటకు అప్పగించటమైనది.

కన్సల్టింగ్ ఇంజనీరింగ్ సర్వీసెస్, న్యూఢిల్లీ వారు నగరములో ట్రాఫిక్‌ను, రహదారుల పరిస్థితులను, వాహనముల సాంద్రతను, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ మరియు విజయవాడ నగరములోని వివిధ ప్రాంతముల కనెక్టివిటి మొదలగు అంశములకు సంబంధించిన సర్వేలను చేపట్టి విశ్లేషణ చేసినారు. వారి విశ్లేషణ నందు నగరములోని వివిధ ప్రాంతములను కలుపుటకు దీర్ఘకాల ప్రయోజనములను ఆశించి ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించుటకు పలు ప్రదేశములలో బ్రిడ్జిలను, ఫ్లై ఓవరులను ప్రతిపాదించినారు. వారి ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత ప్రాధాన్యతలో వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు నందు బందరు కాలువపై 2 లైన్ల బ్రిడ్జి నిర్మాణము అవసరమును గుర్తించటమైనది.

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదముల పై పోలిస్ కమీషనరు గారు మరియు మున్సిపల్ కమీషనరు గారి జాయింట్ ఇన్‌స్పెక్షన్ నందు అమెరికన్ హాస్పిటల్ వద్దగల పాత ఫుట్ బ్రిడ్జి ఇరుకుగా ఉండి ట్రాఫిక్ జటిలమవ్వడంవలన ఎన్. హెచ్.9 నందు తరచూ ప్రమాదములు జరుగుచున్నవి. సదరు ఫుట్ బ్రిడ్జి స్థానములో బందరు కాలువపై 2 లైన్ల బ్రిడ్జి నిర్మించుట అవసరాన్ని గుర్తించడమైనది.

ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణము వలన బాలాజీనగర్, తారకరామానగర్, పోలీస్ కాలనీ, కృష్ణలంక గౌతమినగర్, నెహ్రూ నగర్ మరియు చుట్టుప్రక్క ప్రాంతలలోని నివశించు మధ్య తరగతి మరియు దిగువ తరగతి ప్రజలు ప్రయోజనము పొందెదరు. ఈ ప్రాంతములకు సిటీలో గల మిగతా ప్రాంతములతో చక్కని ప్రయాణ సదుపాయములు ఏర్పడును.మరియు సిటీలోని లబ్బీపేట, గవర్నర్‌పేట పరిసర ప్రాంత ప్రజలు ఎన్.హెచ్.5,ఎన్.హెచ్.9 రోడ్లకు వెళ్ళుటకు మార్గము ఏర్పడును. మరియు సిటీలోని ఈ బ్రిడ్జి ప్రతిష్టాత్మక బి.ఆర్.టి.ఎస్. ప్రాజెక్టు రహదారికి దగ్గరలో ఉన్నది. కావున ఈ ప్రాంతముల ప్రజలకు బి.ఆర్.టి.ఎస్. సదుపాయము అందుబాటులోనికి వచ్చును. ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణము చేసిన యెడల చాలా ట్రాఫిక్‌ను బెంజి సర్కిల్ నుండి తప్పించవచ్చును.

2010-2011 నగరపాలక సంస్థ బడ్జెట్ కౌన్సిల్ తీర్మానము నెం. 1/344, తేది.03.03.2010 నందు బ్రిడ్జిలు మరియు సబ్‌వేల నిర్మాణమునకు గాను రూ.17.65 కోట్లు ప్రావిజను చూపబడినది.

పై ప్రాముఖ్యతలను దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్‌పోర్ట్ కన్సల్‌టింగ్ వారు సూచించిన వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు నందు బందరు కాలువపై 2 లైన్ల బ్రిడ్జి నిర్మాణమునకు గాను రూ.6.00 కోట్లు మరియు ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా అమెరికన్ హాస్పిటల్ వద్దగల పాత ఫుట్ బ్రిడ్జి స్థానములో 2 లైన్ల బ్రిడ్జి నిర్మాణమునకు గాను రూ.6.00 కోట్లు (మొత్తము రూ.12.00 కోట్లు) మంజూరుకై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు ఉంచినఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E.E.-3 - 141138 / 2010)

52/380- శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ డివిజన్ కార్పొరేటర్ గారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 14వ డివిజన్ యందు వి .యం.సి. వాటర్ ట్యాంకుకు తూర్పు భాగమున గల ఖాళీ స్థలము నందు లోతట్టు ప్రాంత ప్రజలకు షెల్టరుకుగాను మరియు దిగువ, మధ్య తరగతి ప్రజలకు వివాహ శుభకార్యములు చేసుకొనుటకు, బిల్డింగ్ నిర్మించుటకు కౌన్సిల్ నందు ప్రతిపాదించినారు. కౌన్సిల్ వారి తీర్మానము నెం.48, తేది: 16-04-2010 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. సదరు కౌన్సి ల్ వారి తీర్మానము ననుసరించి బిల్డింగ్ నిర్మాణము కొరకు రూ.67.65 లక్షలు అంచనాలు తయారు చేయడమైనది. సదరు బిల్డింగ్‌కు స్థల నిర్ధారణ కొరకు చీఫ్ సిటీ ప్లానర్ గారికి పంపడమైనది. టౌన్ ప్లానింగ్ వారు సైటు ప్లాను ఇచ్చియున్నారు. గత సంవత్సరము వచ్చిన వరదలలో ఈ ప్రాంతము షుమారు 8 అడుగుల వరద నీటిలో మునిగినది. ఈ ప్రదేశమునకు పటమట వైపున మల్టీపర్పస్ బిల్డింగ్ కలదు. కనుక ఈ విషయముపై తగు నిర్ణయం కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.EE3-141142 / 10)

<u>విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు</u>

***

<u>శ్రీ వై. చలపతిరావు, 26వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

53/381- మన రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలను అందించి దివంగతులైన మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహమును, 26వ డివిజన్‌లో పాత చెక్‌పోస్టు సెంటర్ నందు ఉన్న O.D.A. పార్కు నందు ఏర్పాటు చేయుటకు స్థానిక పెద్దలు స్వంత ఖర్చులతో నిర్మాణము చేయుటకు సిద్దముగా వున్నారు. కావున అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

54/382- నగరంలో వివిధ డివిజన్లలో మహిళల స్వయం ఉపాధికి అవసరమైన మహిళా కుట్టు శిక్షణా కేంద్రాలు సక్రమంగా నిర్వహించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని ప్రతి సెంటర్‌లో కుట్టు శిక్షణా టీచర్ల వేతనాలు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

55/383- నగరంలో అపార్టుమెంట్ నిర్మాణాల రిజిస్ట్రేషన్ ఛార్జీలను నూతన విధానాల వలన పెంపుదల చేయడంవలన పేద, మధ్య తరగతి ప్రజలపై అదనపు భారంపడుతుంది. కావున అపార్టుమెంట్లు రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుదల చర్యలను ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

56/384- నగరంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన, నీటి కాలుష్యం వలన ప్రజలు విష జ్వరాలు, అంటువ్యాధులకి గురియగుచున్నారు. కావున నగరంలో విస్తరిస్తున్న విషజ్వరాలు, అంటువ్యాధుల నివారణకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు అనుసరించాల్సిన పద్ధతులను వేగవంతం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ నూకల నాగేశ్వర రావు, 39వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

57/385- 39వ డివిజన్‌లో 75 సంవత్సరముల క్రితం జైన్ కుటుంబములవారు నార్త్ ఇండియా నుంచి వచ్చి వ్యాపారం నిమిత్తం విజయవాడలో నివసించుచున్నందున వీరికి కుల గురువు పేరుతో చౌక్ ఏర్పాటు చేయమని కోరినందున, భావన్నారాయణ వీధిలో నాల్గు రోడ్ల కూడలిని "రాజేంద్రనాథ్ జైన్ చౌక్" గా పిలుచుకొనుటకు వీలుకల్పించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

58/386- నగరంలో వ్యాపించివున్న జ్వరాల నివారణకు వైద్య సహాయం అందించే విధంగా తగిన వైద్య సిబ్బందిని యింటింటికీ పంపించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా మరియు మలేరియా కేంద్రాలలో సరిపడు సిబ్బందిని నియమించి వైద్య సహాయం అందించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/387- మరుపిళ్ళ చిట్టి ఇంగ్లీషు మీడియం ఎలిమెంటరీ స్కూల్ మరియు అన్నపూర్ణాదేవి ఎలిమెంటరీ తెలుగు పాఠశాల బిల్డింగ్ నిర్మాణం పనులు సంవత్సరంపైగా నిలిచిపోయాయి. కావున స్కూలు బిల్డింగ్ నిర్మాణము పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి సి.హెచ్. లలితాదేవి, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన:-

60/388- 11వ డివిజన్‌లోని పటమట ఏరియాలోని ఆంధ్రా ఆయిల్ మిల్ ఎదురు రోడ్డు నుండి కోనేరు వారి వీధి వరకు గల ప్రాంతమును గత 30 సంవత్సరముల నుండి చలపాటి సీతారామయ్య (పాములు) గారి వీధిగా పిలవటం జరుగుచున్నది. ఆ ప్రాంతములోని ప్రజలు పోస్టల్ అడ్రస్సుగా కుడా అదే పేరును ఇస్తున్నందున ఆ వీధికి చలపాటి సీతారామయ్య (పాములు) గారి వీధిగా నామకరణం చేయుచూ నేమ్ బోర్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, 50వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

61/389- కేదారేశ్వరపేట వెలగపూడి లక్ష్మణదత్తు ఎలిమెంటరీ స్కూలు సందు దక్షిణ భాగమున నిరుపయోగముగా వున్నటువంటి గదిని స్థానిక యువతకు ఉపయోగకరమైన వ్యాయామ శాలను ఏర్పాటు చేయవలసినదిగా మరియు దక్షిణము ప్రక్క ద్వారము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/390- స్థానిక 50వ డివిజన్ కుద్దూస్ నగర్ నందు గల రిజర్వాయర్‌ల ప్రక్కన నిర్మాణములో వున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీ.శే. స్వర్గీయ ఆకుల నారాయణరావు ఆరోగ్య కేంద్రముగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

63/391- విజయవాడ కార్పోరేషన్ పరిధిలో జరుగుచున్న ఇంజనీరింగ్ పనులకు టెండర్లను అధికారులు వారి వారి ఇష్టానుసారం పిలిచి వర్కు ఆర్డర్‌లు ఇచ్చుట జరుగుచున్నది. కనీసం స్థాయీ సంఘం ఆమోదం, కౌన్సిల్ ఆమోదం కూడా పొందకుండా ఇష్టానుసారం టెండర్లు పిలిచే విధానానికి స్వస్తి పలుకుతూ, దీన్పై సమగ్రంగా చర్చించి తీర్మానించుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మీతులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

64/392- కృష్ణా జిల్లా వాసి, ప్రముఖ సినీ నటులు, కీ.శే.శోభన్ బాబు నిలువెత్తు విగ్రహ ప్రతిష్టకు గాంధీనగర్‌లో, ఆంధ్రపత్రిక కార్యాలయం ఎదుట కేటాయించవలసినదిగాను, ఈ విగ్రహానికి అయ్యే ఖర్చును స్టేట్ వైడ్ శోభన్ సిండికేట్‌వారు పూర్తిగా భరించగలరని - కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించటమైనది.

శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు, ఎం.ఎల్.ఏ., విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వారి ప్రతిపాదన:-

65/393- పాతబస్తీలో సగర (ఉప్పర) కులస్థుల కుటుంబములు షుమారుగా 3000 కలరు. వీరు ఆర్ధికముగా బాగా వెనుకబడినారు. వీరి యొక్క సంస్థను రిజిస్ట్రేషన్ (రి.నెం.20/1977) చేయించి యున్నారు. కులస్థుల సభా సమావేశములను, వివాహాది శుభకార్యములను మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమములను నిర్వహించుకొనుటకు సరైన వేదిక లేక వీరు చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు. మరియు కళ్యాణ మండపములు తీసుకొని ప్రతిసారీ అధిక మొత్తములో అద్దెను భరాయించగల స్థితిలో వీరు లేరు.

ఉప్పరవాగు నందు మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించిన కొంత స్థలము ఖాళీగా యున్నది.

కనుక ఆంధ్రప్రదేశ్ సగర (ఉప్పర) సంఘము వారికి సభా సమావేశములు, వివాహాది శుభకార్యములు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించుకొనుటకు ఉప్పరవాగు నందు గల ఖాళీ స్థలమును "కమ్యూనిటీ హాలు" నిర్మించుకొను నిమిత్తము కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ డి.వి. రమణబాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

66/394- పోలీస్ కంట్రోల్ రూమ్ సమీపంలో పాత ప్రభుత్వ ఆసుపత్రిని ఆనుకొని ఉన్న రైవస్ కాలువపై ప్రస్తుతం రెండు బ్రిడ్జిలు వున్నాయి. కానీ ఇవి పెరిగిన ట్రాఫిక్ అవసరాలకు ఏ మాత్రం సరిపోవటం లేదు. ప్రతి రోజూ గంటల సమయం ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు, కారులు, ఆటోలు నిలిచిపోయి ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయి. అందువల్ల ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిలకు సమాంతరముగా మూడో బ్రిడ్జిని కూడ అక్కడ నిర్మిస్తే ఆ బ్రిడ్జి గుండా బందరు రోడ్డుకు, ఏలూరు రోడ్డుకు వెళ్ళే వాహనాలకు వదిలితే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది. ప్రస్తుతం డెంటల్ కాలేజీలోని భవనం కూలిపోయిన ఆ స్థలం గుండా బ్రిడ్జి నిర్మాణానికి రూపకల్పన చేయవచ్చు. JNNURM పథకంలో భాగంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడితే ఒక పెద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది. కావున JNNURM నిధులతో సదరు బ్రిడ్జిని యుద్ధప్రాతిపదికన నిర్మాణము చేయుటకుగాను తగు చర్యలు తీసుకోవలసినదిగా కౌన్సిల్‌ను కోరుతూ ప్రతిపాదన.

శ్రీమతి టి.డి.వి. నాగలక్ష్మి, 47వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

67/395- 47వ డివిజన్ నందలి BRTS బస్ షెల్టర్ వైపు పాదచారుల కొరకు నిర్మించిన పేవ్‌మెంట్ దిగువున ట్రాఫిక్‌కు యిబ్బందిలేని ఖాళీ స్థలమునందు వారి స్వంత ఖర్చులతో ప్రభాకర్ గారు మరియు నాగవైష్ణవి విగ్రహములను ప్రతిష్టించుటకు మరియు గ్రీనరీ ఏర్పాటుచేసి, నిర్వహించుటకుగాను వారి కుటుంబ సభ్యులు ప్రపోజల్ తెచ్చియున్నారు. యిందుపై విగ్రహ ఏర్పాటు మరియు గ్రీనరీ చేయుటకు ఆ స్థలమును కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

68/396- 36వ డివిజన్‌లో పెద్ద సత్తార్ రోడ్డు బిల్ కలెక్టర్ ఆఫీసు ప్రక్కన ఖాళీ స్థలములో వేరొకరు ప్రైవేట్ వ్యక్తులు పాక వేసుకుంటే నగరపాలక సంస్థ వారు 2007వ సంవత్సరములో తీసివేసినారు. ఇప్పుడు ఆ స్థలము ప్రక్కన పెద్ద చెట్టు వున్నది. దానిని ఆసరా చేసుకొని ప్రైవేట్ వ్యక్తులు, లక్షల ఖరీదుచేసే స్థలము ఆక్రమణకు గురిఅగుచున్నది, కార్పోరేషన్ అధికారులకు తెలియచేసినా పట్టించుకొనుట లేదు. ఆ స్థలము ఆక్రమణకు గురికాకుండా, వెంటనే స్థలముచుట్టూ సిమెంట్ దిమ్మలుపాతి, కార్పోరేషన్ వారు స్వాధీనపరచుకొని, ఆ స్థలములో యువకుల ఆరోగ్యము కొరకు జిమ్ ఏర్పాటు చేయవలెను.

69/397- 36వ డివిజన్ మోటూరి హనుమంతరావు గారి స్కూల్‌లో రేకుల షెడ్డులో విద్యార్థులు వర్షము వస్తే పూర్తిగా కారిపోవుచున్నది. వర్షపు నీటికి (పిల్లల) విద్యార్థుల పుస్తకములు తడిసి పాడైపోవుచున్నవి. అనేకసార్లు విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కార్పోరేటర్స్, కార్పోరేషన్ అధికారులకు, శాసన సభ్యులు, M.P. గారికి చూపించినా ఎవ్వరూ నిధులు కేటాయించలేదు. విద్యార్థులు వర్షమునకు విష జ్వరములు వచ్చి అనారోగ్యపాలు అగుచున్నారు. హనుమంతరావు స్కూల్‌లో ఉన్న షెడ్‌లు తొలగించి మూడు గదుల బిల్డింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/398- 36వ డివిజన్ వించిపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్స్ కొండపైన కమ్యూనిటీ హాల్ లేకపోవుట వలన ఇక్కడ 30 వేల మంది ప్రజలు 800 కుటుంబముల వారు నివసించుచున్నారు. ఇక్కడ నివసించే ప్రజలు దళిత, B.C., మైనారిటీ కులములకు చెందినవారు. బీదవారు, వివాహ శుభకార్యములు, అశుభకార్యములు చేసుకొనుటకు దూర ప్రాంతమునకు వెళ్ళి కళ్యాణ మండపములు వేలాది రూపాయలు ఖర్చుచేసి తీసుకొనవలసివస్తున్నది. ప్రతి రోజు కూలి, పారిశుద్ధ్య పని, రిక్షా తోలుట, చుట్టలు చుట్టుట మొదలగు రోజువారీ వృత్తులు చేసుకుంటూ జీవనము సాగించే ప్రజలు కళ్యాణ మండపములు అద్దెకు తీసుకొనక, ఇంటి ముందు కొండపైన మెట్లపైన శుభకార్యములు చేసుకొనుటకు చాలా ఇబ్బందిగా వున్నది. వర్షమునకు, ఎండ గాలులకు శుభకార్యములు పూర్తిగా పాడైపోవుచున్నవి. అనేకసార్లు కార్పోరేషన్ అధికారులకు, ప్రజలు విన్నపములు యిచ్చినా ప్రయోజనము లేకుండా అవుచున్నది. వెంటనే కార్పోరేషన్ అధికారులు, కమ్యూనిటీ హాల్ 600 చదరపు గజములతో కొండపైన నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మరియు శ్రీ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన :-

71/399- మాజీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా, కార్పోరేటర్‌గా, దుర్గా బ్యాంక్ ఛైర్మన్‌గా పాత బస్తీ ప్రజలకు విశేష సేవలందించిన కీ.శే. శ్రీ అడ్డూరి రాములు గారి పేరును జక్కంపూడి గ్రామం నందు నిర్మించుచున్న (J.N.N.U.R.M) ఇళ్ళ నందు గల షాపింగ్ కాంప్లెక్సునకు నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

72/400- స్థానిక 22వ డివిజన్‌లో గల నేషనల్ హైవేకు అనుసంధానము చేయబడివున్న అమెరికన్ హాస్పిటల్ వంతెన ఎప్పుడో చాలా సంవత్సరముల క్రితము కట్టినది అగుట వలన, నేషనల్ హైవే రోడ్డుకు బాగా దిగువగా ఉండుటవలననూ, వాహనముల రద్దీ పెరుగుట వలన విపరీతముగా ఏక్సిడెంట్‌లు జరుగుతున్నవి. కావున ప్రజా అవసరాలను దృష్టిలోపెట్టుకొని వంతెనను వెడల్పుచేసి, వంతెన వద్ద నుండి బందరు రోడ్డు వరకు రోడ్డును వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

73/401- 53వ డివిజన్ రామకృష్ణాపురం పరిధిలోని 2వ రోడ్డులోని పాత వాటర్ పంపింగ్ హౌస్ ప్రక్కన గల పాడుబడిన పాత భావిని పూడ్చిన ఖాళీ స్థలములో మహిళల ఉపయోగార్థం శాశ్వత వృత్తి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయుటకుగాను దాతలు మరియు స్వచ్ఛంధ సేవా సంస్థల సహకారముతో కమ్యూనిటీ హాలు నిర్మించగలందులకు అవకాశము కల్పించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

74/402- విద్యలవాడగా పేరుగాంచిన విజయవాడ నగరములో వేలాది మంది విద్యనభ్యసించే విద్యాలయాలు ప్రమాదాలకు నెలవుగా మారే పరిస్థితుల నుండి రక్షించే విధంగా అన్ని పబ్లిక్, ప్రైవేట్ మరియు నగరపాలక సంస్థ పాఠశాలల్లో సర్వే జరిపి ఫైర్ సేఫ్టీకై NOC లు ఇవ్వవలసినదిగా అందుకు సంబంధించిన విద్యాధికారులతో తక్షణ సంప్రదింపులు జరుపవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

75/403- నగరంలో దోమల నివారణకు సత్వర చర్యలు చేపట్టవలసినదిగా కోరుచున్నాను.

76/404- నగరంలో విష జ్వరాల వ్యాప్తి నివారణకు సత్వర చర్యలు చేపట్టవలసినదిగా కోరుచున్నాను.

77/405- రాజీవ్ ఆవాసయోజన పథకం వివరములను కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ సామంతపూడి నరసరాజు, 46వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

78/406- JNNURM (BSUP) ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నగర్ (జక్కంపూడి) నందు నిర్మించబడుచున్న ఉన్నత పాఠశాల భవనమునకు మాజీ కేంద్ర మంత్రివర్యులు రెండు పర్యాయములు విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన స్వర్గీయ పర్వతనేని ఉపేంద్రగారి జ్ఞాపకార్థం "పర్వతనేని ఉపేంద్ర నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

79/407- విజయవాడ నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్య శాఖ నిర్వహణలో ఒక నిర్ధిష్ట ప్రణాళిక ప్రవేశపెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

80/408- K.L.Rao Nagar రైల్వే అప్ యార్డు వద్ద ప్రారంభమైన కచ్చా ఔట్ ఫాల్ డ్రైన్ మురుగునీరు, చెత్తా చెదారము పాల ప్రాజెక్టు వెనుక భాగము నుండి రైల్వే ట్రాకుల క్రింద గల భూగర్భ ఖానాల వద్ద పూర్తిగా నిండిపోయి మురుగునీరు ముందుకు కదలని దుస్థితి ఏర్పడి వున్నది. ఈ కారణముగా K.L.Rao Nagar, దీనదయాల్ నగర్, రాజీవ్ శర్మ నగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలకు ముంపు ప్రమాదము వున్నది.

కావున తక్షణమే స్పందించి సదరు రైల్వే ట్రాకుల క్రింద వున్న భూగర్భ ఖానాలలోని చెత్తా చెదారము, సిల్టు తీయించు నిమిత్తము యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన.

<u>శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి, 51వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

81/409- 51వ డివిజన్‌లోని శివాలయం పడమర వైపు మొదలుకొని చిట్టా శ్రీరామమూర్తి గారి వీధి నుండి సూదికొండ సాంబశివరావు వీధి గుండా అయోధ్య నగర్ మెయిన్ రోడ్డు నుండి ప్రస్తుతం రామలింగేశ్వర పేటలోని ఏ.వి.ఎస్.ఆర్. వీధిలోని మెయిన్ అవుట్ ఫాల్ డ్రైన్‌కు కలుపుతూ ఒక మెయిన్ స్టార్మ్ వాటర్ డ్రైన్‌ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

82/410- 51వ డివిజన్‌లోని బుడమేరు రైలు కట్టల మూల గల మాజీ సైనిక ఉద్యోగి కాలనీ నుండి సూర్యా పబ్లిక్ స్కూల్ వరకు గల బుడమేరు కట్ట వెంబడి గల మట్టి మురుగునీటి కాలువకు సిమెంట్ కాంక్రీట్ డ్రైన్ (Out-fall) నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు</u>:-

83/411- 18వ డివిజన్‌లోని కో-ఆపరేటివ్ ఎంప్లాయీస్ కాలనీ 2వ రోడ్డుగా పిలువబడుచున్న ఈ రోడ్డుకి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేనందున, స్థానిక రెసిడెన్సియల్ కమిటీ వారు మరియు ఈ వీధిలో నివసిస్తున్న ప్రజలు అందరూ కలసి ఈ వీధిలోని డోర్ నెంబరు: 40-6-3/1 నుండి 40-5-19/23 వరకు శ్రీ గద్దే జగన్‌మోహన్ రావు వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరినందున ఈ వీధికి పైన తెల్పిన పేరును పెట్టవలసినదిగా కోరుచున్నాను.

84/412- 18వ డివిజన్‌లోని ఉడ్‌పేటలో తూర్పు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు శ్రీ వంగవీటి రాధాకృష్ణ గారు APDC నిధులచే నిర్మించబడిన మూడు అంతస్తుల కమ్యూనిటీ హాలునకు నిధులు మంజూరుచేసియున్నారు. ఈ కమ్యూనిటీ హాలుకు మాజీ శాసన సభ్యులు శ్రీ వంగవీటి రాధాకృష్ణ గారు కీ.శే. శిరిపురపు దేవసహాయం కమ్యూనిటీ హాలుగా నామకరణం చేయాలని ఆయన లేఖ ద్వారా కార్పోరేషన్ కార్యాలయమునకు తెలియపర్చియున్నారు. కనుక ఉడ్ పేట వ్యవస్థాపకులలో ఒకరైన ఆ ప్రాంత ప్రజలకు నివేశ స్థలాలు ఇప్పించడములోనూ వాటికి పట్టాలు ఇప్పించడములోనూ కృషిచేసి, ఈ పేదలవాడ అయినటువంటి ఉడ్ పేట, నెహ్రూ నగర్, బాడవపేట, గిరిపురం నిరుద్యోగులకు చేతి వృత్తులు చేసుకొనుటకు మార్గాలను చూపించి నిరక్ష్యరాస్యులకు విద్యాబుద్ధులు నేర్పించడములో కూడా కృషిచేసిన కీ.శే.శిరిపురపు దేవసహాయం గారి పేరును G+2 గా నిర్మించబడిన ఈ కమ్యూనిటీ హాలునకు మాజీ శాసన సభ్యుల సూచనల మేరకు ఈయన పేరు పెట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

85/413- 18వ డివిజన్‌లోని కో-ఆపరేటివ్ ఎంప్లాయీస్ కాలనీ 1వ రోడ్డుగా పిలువబడుచున్న ఈ రోడ్డుకి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేనందున, స్థానిక రెసిడెన్సియల్ వెల్ఫేర్ కమిటీ వారు మరియు ఈ వీధిలో నివసిస్తున్న ప్రజలు అందరూ కలసి ఈ వీధిలోని డోర్ నెంబరు: 40-6-2/9 నుండి 40-6-2/16 వరకు గల వీధికి శ్రీ కనకమేడల శేషగిరి రావు వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరినందున, ఈ వీధికి పైన తెల్పిన పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

86/414- 18వ డివిజన్‌లోని సిద్ధార్థ నగర్‌లోని 5వ రోడ్డుకు లింక్ రోడ్డు అయిన ఈ రోడ్డుకు ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున, ఈ నిలువు రోడ్డు అయిన వీధిలోని డోర్ నెం.60-4-9 నుండి 60-7-11 వరకు గల వీధికి కీ.శే. ఉప్పలపాటి కుమార్ రాజా వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

87/415- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్ క్రొత్త పాకలలో మొదటి రోడ్డుగా ఇప్పటి వరకు ఎలాంటి పేరు లేనందున, ఈ వీధిలో గల డోర్ నెం.36-8-45/2 నుండి 36-8-44/55 వరకు గల వీధికి శ్రీ ఉడుముల రామారావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సీనియర్ సిటిజన్ అయినటువంటి శ్రీ ఉడుముల రామారావు గారు నెహ్రూ నగర్ కొత్త పాకలుగా పిలువబడే ఈ ప్రాంత ప్రజలకు క్వారీ ఇళ్ళ స్థలములు పంచిపెట్టి అక్కడ ఎంతో మంది పేదలకు నీడను కల్పించిన నాయకుడు. అంతే కాక భారత జాతీయ పతాకాన్ని 365 రోజులు 24 గంటలు తన భుజంపై వేసుకొని ప్రజలకు జాతీయతను పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచుచూ ఈ సీనియర్ సిటిజన్ సేవలకు గుర్తింపుగా స్థానిక గుడిసెవాసుల ప్రజలు మరియు పై వీధి ప్రజలు పెద్దలైనటువంటి శ్రీ ఉడుముల రామారావు వీధిగా పేరు పెట్టవలసినదిగా కోరినందున కౌన్సిల్ సమావేశమునందుంచుచూ ప్రతిపాదించుచున్నాను.

88/416- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్ క్రొత్త పాకలలో 1వ రోడ్డులోని మొదటి క్రాస్ రోడ్డునకు కీ.శే.మద్దాల ఆర్తారావు వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

క్రొత్త పాకలలో 1వ రోడ్డులోని మొదటి క్రాస్ రోడ్డుగా పిలువబడే ఈ వీధికి ఇప్పటి వరకు పేరు లేనందున డోర్ నెం.36-8-46/4 నుండి 36-8-46/6 వరకు స్థానిక ప్రజలు క్వారీ స్థలములో ఇళ్ళు వేసుకొనుటకు సహకరించిన వారిలో ఒకరైనటువంటి కీ.శే.మద్దాల ఆర్తారావు గారి పెట్టమని వినతి పత్రము ద్వారా కోరినందున వారి అర్జీ మేరకు పై తెల్పిన డోర్ నెంబర్లు గల వీధికి కీ.శే.మద్దాల ఆర్తారావు వీధిగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

89/417- 18వ డివిజన్‌లోని గిరిపురం జిల్లా రాములు వీధిలో గల కమ్యూనిటీ హాలుకి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున ఈ కమ్యూనిటీ హాల్‌కి గౌ. కీ.శే. నందిగం ఏసురత్నం గారి కమ్యూనిటీ హాలుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

గిరిపురంలో O.D.A. ద్వారా కట్టిన ఈ కమ్యూనిటీ హాలుకు ఇప్పటి వరకు ఏ పేరులేనందున స్థానిక పెద్దలు కీ.శే. నందిగం ఏసురత్నం గారు ఈ పేదలవాడలో ఎంతో మందికి విద్యా బుద్దులు నేర్పించుటలో గానీ వారు స్వయముగా ఉపాధి కల్పించుకొనుటకు చేతి వృత్తుల పనిని ప్రోత్సహించి ఈ పేదల బస్తీలో పరిశుభ్రమైన రోడ్లను ఏర్పాటు చేయుటకు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి చెడు అలవాట్లకు వెళ్ళకుండా స్థానిక ప్రజలకు తలలో నాలుకగా వుండుట ఎంతో మందికి సహాయకారి అయినటువంటి గౌ.కీ.శే. నందిగం ఏసురత్నం గారి పేనును పై తెల్పిన కమ్యూనిటీ హాలుకు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

90/418- 18వ డివిజన్‌లోని గిరిపురం మొదటి అడ్డ రోడ్డుగా పిలిచే ఈ వీధికి ఇప్పటి వరకు ఏ పేరు లేనందున శ్రీమతి కీ.శే. మెరకనపల్లి గ్రేస్ మార్తమ్మ టీచర్ గారి వీధిగా నామకరణం చేయవలసిందిగా కోరుచున్నాను.

గిరిపురం మొదటి అడ్డ రోడ్డు డోర్ నెం.35-1-10 నుండి 35-6-33 వరకు గల ఈ రోడ్డుకి స్థానిక ప్రజల కోరిక మేరకు శ్రీమతి కీ.శే. మెరకనపల్లి గ్రేస్ మార్తమ్మ టీచర్ గారి వీధిగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కీ.శే. మెరకనపల్లి గ్రేస్ మార్తమ్మ గారు గిరిపురం పేదవాడలో అనేక మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పించినారు. ఈ ప్రాంతములో బడి లేకపోయినా పున్నమ్మ తోట స్కూలులో ఉద్యోగము చేస్తూ ప్రతి సంవత్సరము 200 మంది విద్యార్థినీ విద్యార్థులను తమతోపాటు బడికి తీసుకొని వెళ్ళి వారి భవిష్యత్తులను తీర్చి దిద్దిన గొప్ప ఉపాధ్యాయురాలునిగా ఆ ప్రాంత ప్రజలు ఇప్పటికీ కొనియాడుతున్నారు. కావున పై తెలుపబడిన వీధికి కీ.శే. మెరకనపల్లి గ్రేస్ మార్తమ్మ టీచరు గారి వీధిగా నామకరణం చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

91/419- 7వ డివిజన్ ప్రజాశక్తి నగర్‌లో వున్న స్టేట్ బ్యాంక్ ప్రక్క వీధికి (డోర్ నెం.31-2-15 నుండి 32-8-2 వరకు, A.K.Mohan Rao గారి ఇంటి నుండి Sai Kiran Towers వరకు) ఆ ప్రాంతములో 50 సం.ములు జీవించి, బ్యాంక్ ఉద్యోగుల నాయకునిగా, National Bank Union Leader గా, నిస్వార్థ నాయకునిగా, మేధావిగా పేరున్న శ్రీ పి.రాజు (పెనుమత్స వెంకట రాజు గారు) బ్యాంకు రాజుగా పేరున్న రాజు గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

92/420- మొగల్రాజపురం రావి చెట్టు సెంటర్‌లో వున్న ప్రాథమిక పాఠశాలకు రెండు గదులే వుండుట వలన మరియొక 3 గదులకు ప్రక్కనే వున్న స్థలంలో (కార్పోరేషన్ స్థలం) నిర్మాణంచేసే ఆ భవనానికి రూ.10 లక్షలు విరాళముగా ఇవ్వడానికి ముందుకువచ్చిన పెద్దలు స్థానిక మొగల్‌రాజపురం వాస్తవ్యులు అయిన శ్రీ చాగర్లమూడి వెంకటేశ్వర రావు గారి పేరును పెట్టడానికి కౌన్సిల్ ఆమోదమును కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

93/421- 7వ డివిజన్‌లో అత్యధిక శాతం కొండ ప్రాంతాలలో అనేక కష్టాలుపడుతూ అద్దెలకై రోజు రోజుకీ పై బాగాలలో వుంటున్న పేద వర్గాలను హౌస్‌లెస్ పూర్‌గా గుర్తించి RAY (Rajiv Awaas Yojana) పథకములో పెట్టవలెనని ఇందులో చంద్రరాజేశ్వర రావు నగర్, రజకపేట, రావి చెట్టు కొండ పై భాగము, బందెల దొడ్డి సెంటర్ CSI చర్చి ప్రాంతము, దాసరి రమణ నగర్, ఇందిరా నగర్ ప్రాంతాలను స్లమ్స్‌గా గుర్తించి G+3 గృహాలను కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

94/422- 7వ డివిజన్‌లోని సున్నపు బట్టీల ప్రాంతములో (Opp. Amma Kalyana Mandapam) దళితులకు సంబంధించిన స్థలములో ఇప్పుడు బళ్ళు పెట్టుకొని అమ్ముకుని జీవనము సాగిస్తున్న వారికి ఒక షాపింగ్ కాంప్లెక్సు కట్టించడము వలన ఆ ప్రాంత దళిత వర్గాల వారికి మేలు కల్గుతుందని ఈ స్థలము విషయములో ఒకప్పుడు కోనేరు రంగారావు కూడా ఉద్యమం చేశారని, వారి జ్ఞాపకార్థం శ్రీ కోనేరు రంగారావు మున్సిపల్ కాంప్లెక్సుగా ఏర్పాటు చేయడానికి వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

95/423- కస్తూరిబాయి పేట గాంధీ బొమ్మల సెంటర్ ఎంతో పేరున్న సెంటర్. కానీ గత కార్పోరేషన్ హయాంలో జరిగిన రోడ్ల వెడల్పు కార్యక్రమములో గాంధీ బొమ్మల విగ్రహాన్ని తొలగించి ప్రక్కన పెట్టారు. కానీ ఆ ప్రాంత ప్రాముఖ్యతనుబట్టి ఆ విగ్రహాలను తిరిగి ఆ సెంటర్‌లో ప్రతిష్ఠింపచేయడానికి తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

96/424- మొగల్‌రాజపురంలోని రజకపేట పైభాగాన 150 కుటుంబముల వారి వికాసానికి కొందరు సాహితీ మిత్రులు ఒక రీడింగ్ రూమ్‌ను, గ్రంధాలయాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చారు. కావున వారికి ఆ ప్రాంతములో కొండ ప్రాంతాలు అన్యాక్రాంతము కావడం స్వార్థపరులు అమ్ముకోవడాన్ని ఆపుతూ గ్రంధాలయానికి అనుమతి ఇవ్వవలసినదిగా, పేద వర్గాల వారికి ఒక కళ్యాణ మండపానికి నిధులు ఇచ్చే వారు ముందుకు వస్తున్నారు. కావున ఈ రెండు కార్యక్రమాలకు అనుమతి నీయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి, 51వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

97/425- 51వ డివిజన్‌లో వున్న బసవతారక నగర్ లోతట్టు ప్రాంతమై వున్నది. దీనికితోడు రైల్వే లైను దీని ప్రక్కగా వున్నది. కావున రైల్వే లైను వెంబడి కిలోమీటరు దూరము వరకు మరియు డివిజన్‌లోని ఇతర ప్రాంతములందలి వర్షపు నీరు ఈ ప్రాంతమునందే నిలిచియుండును.

పూర్వము ఈ ప్రాంతము నుండి బుడమేరు వరకు రైల్వే వారి స్థలము గుండా ఒక కచ్చా డ్రైన్ వుండేది. బందరు లైనుకు బదులు ప్రత్యామ్నాయ రైలు మార్గము వేయుట వలన అది పూడిపోయినది.

కావున బసవతారక నగర్ నుండి మాజీ సైనిక ఉద్యోగుల కాలనీ వరకు ఒక సిమెంట్ కాంక్రీట్ డ్రైన్ ఏర్పాటుచేసి దానిని అచట నుండే ఏలూరు కాలువ వరకు నిర్మించుచున్న డ్రైన్‌లో కలుపవలెను.

శ్రీ ఖాధర్, 27వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

98/426- 14వ డివిజన్‌లోని పూర్ణచంద్ర నగర్ నందు 1వ వీధికి స్థానిక పెద్దలు గత 30 సంవత్సరములుగా ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడు కార్యక్రమములు చేస్తూ పూర్ణచంద్ర నగర్ / కళా నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా స్థానిక రామాలయమునకు అధ్యక్షులుగా పనిచేస్తున్న శ్రీ ఉమ్మడిశెట్టి కోటేశ్వర రావు గారి పేరును స్థానిక ప్రజలు కోరగా, పై పేరును పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

99/427- 14వ డివిజన్‌లోని బాలాజీ నగర్ 3వ రోడ్డు (డోర్ నెం.61-7/3-1) గా వున్న వీధికి సింగంశెట్టి శివరామ ప్రసాద్ వీధిగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

100/428- శ్రీరామ నగర్ VMC పార్కుకు శ్రీమతి కోగంటి అక్కమ్మ కుటుంబ సభ్యులు రూ.25,000/-లు ఇచ్చుటకు నిర్ణయించినారు. కావున పై తెల్పిన పార్కునకు శ్రీమతి కోగంటి అక్కమ్మ గారి పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

101/429- పిన్నమనేని హాస్పిటల్ రోడ్డు నుండి గుప్తా కళ్యాణ మండపము మీదుగా MG Road కు వెళ్ళు మున్సిపల్ కాలనీలో రహదారికి శ్రీ కాకాని వెంటరత్నం రహదారిగా పిలుచుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

102/430- 15వ డివిజన్‌లోని శాంపిల్ బిల్డింగ్ దగ్గర పేద ప్రజలకు ప్రసూతి కేంద్రానికి మాజీ తూర్పు నియోజక శాసన సభ్యులు వంగవీటి రాధాకృష్ణ గారి (APDCP) అసెంబ్లీ నియోజక వర్గ నిధుల నుండి 12 లక్షలు నిధుల ద్వారా కట్టబడిన ఈ ప్రసూతి కేంద్రమునకు మాజీ శాసన సభ్యులు కీ.శే.వంగవీటి మోహనరంగారావుగా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ ప్రసూతి కేంద్రానికి గౌరవ కీ.శే.వంగవీటి మోహనరంగారావు గారి పేరు పెట్టవలసినదిగా Ex. తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులైన శ్రీ వంగవీటి రాధాకృష్ణ గతములోనే మన ఆఫీసు కార్యాలయమునకు లేఖ కూడా అధికారులకు పంపించియున్నారు. కనుక గౌరవ కీ.శే.వంగవీటి మోహనరంగారావు గారి పేరును ప్రసూతి కేంద్రానికి నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మాగంటి వెంకట నరసింహారావు, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

103/431- అమెరికన్ హాస్పిటల్ ఏరియాలోని గొర్లి దాలప్పన్న వీధిని 60 అడుగులకు ఉడా వారు విస్తరించుటకు నిర్ణయించినారు. ఈ వీధి చివరన కృష్ణలంకకు కలుపుచూ వంతెన వున్నది. కావున ఫ్యూచర్‌లో 60 అడుగులు ఈ వీధి విస్తరించిన చివరన వున్న వంతెన ప్రక్కనే వేరొక వంతెన ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

104/432- 55వ డివిజన్ శాంతినగర్‌లోని విజయవాడ నగరపాలక సంస్థ ప్రకాష్‌నగర్ సౌత్ ఎలిమెంటరీ పాఠశాలకు విజయవాడ నగర మాజీ మేయరుగా పనిచేసిన శ్రీ అయితా రాములు గారి పేరుతో శ్రీ అయితా రాములు విజయవాడ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలగా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

105/433- విజయవాడ నగరములో పేదలు నివాస ప్రాంతాలు మురికివాడలు వున్న అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధిపర్చుటకు, లాగే కొండ ప్రాంత డివిజన్ల సమగ్ర అభివృద్ధికి, నగర శివారు ప్రాంత డివిజన్ల సమగ్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు తయారుచేసి సత్వరమే అభివృద్ధి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

106/434- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదించబడిన తీర్మానాలను రద్దుపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వముచే జారీ చేయబడిన ప్రభుత్వ G.O.లను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రతిపాదిస్తూ కౌన్సిల్ చేసిన తీర్మానాలకు అనుగుణముగా ఆయా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

107/435- విజయవాడ నగరపాలక సంస్థలో JNNURM పథకము ద్వారా మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయుటలో జాప్యం నివారించి, నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

108/436- నగరంలో దోమల నివారణకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రస్తుత వర్షా కాలం సీజనులో తగిన సిబ్బందిని పెంచి, దోమల వ్యాప్తి అరికట్టేందుకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

109/437- 23వ డివిజన్ పరిధిలో వున్న మెట్ల బజారు (బంగరు బేతింగ్ ఘాట్ రోడ్డు) కు చాలా ప్రాశస్త్యం వున్నది. అతి పురాతనమైన స్నానాల రేవుగా ప్రసిద్ధికెక్కిన విశ్వేశ్వర ఘాట్‌ను సూచించే విధముగా స్థానిక శివాలయం అభివృద్ధి కమిటీ ఆర్చి నిర్మాణము చేయాలని కోరియున్నది.

కావున మెట్ల బజారు రోడ్డు ప్రారంభములో విశ్వేశ్వర ఘాట్ ఆర్చి నిర్మాణమునకు స్థానిక అభివృద్ధి కమిటీ పెద్దలు, దాతలు ఆర్థికముగా ముందుకు వచ్చి అంగీకరించినందున, ఆర్చి నిర్మాణానికి నగరపాలక సంస్థచే అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

110/438- ప్రస్తుత వర్షా కాలము సీజనులో ఇంటింటికీ పండ్ల మొక్కలు పంపిణీ కార్యక్రమము నిర్వహణకుగాను నగరంలోని అన్ని డివిజన్లకు తగిన విధముగా పంపిణీ చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

111/439- 31వ డివిజన్ చిట్టినగర్ ప్రాంతములో కూరగాయల చేపల మున్సిపల్ మార్కెట్టు కలదు. సదరు మున్సిపల్ మార్కెట్టుకు ఆనాటి పురపాలక సంస్థలో కౌన్సిలర్‌గా రెండుసార్లు పనిచేసి ఆ ప్రాంత అభివృద్ధికి మరియూ మార్కెట్టు నెలకొల్పుటకుగాను విశేష సేవలు అందించిన కీ.శే. గుజ్జారి యల్లారావు నగరపాలక సంస్థ మార్కెట్టుగా నామకరణము చేయుటకుగాను కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదన.

112/440- 31వ డివిజన్ ఫ్రైజర్‌పేట డౌన్‌లో ఎర్ర కట్ట బ్రిడ్జి వద్ద వున్న నగరపాలక సంస్థ ఉద్యానవనమునకు (గ్రీనరీ) ప్రముఖ సంఘ సేవకులు కీ.శే.సువర్ణగంటి వెంకటేశ్వర రావు నగరపాలక సంస్థ ఉద్యాన వనముగా నామకరణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

113/441- 9వ డివిజన్‌లోని పంట కాలువ రోడ్డులో మరియు హై స్కూలు రోడ్డులో ఇరు ప్రక్కల లారీలు, వాహనములు నిలుపుచున్నారు. దాని వలన ప్రజలకు ఇబ్బందిగా వున్నది. కావున వాహనములు నిలుపుటకుగాను ఎక్కడైనా ఒక స్థలం కేటాయించి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మాగంటి వెంకట నరసింహరావు, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

114/442- 17వ వార్డులోని పిచ్చయ్య వీధి (Dr. Y.V.Rao Road) చివరన వాకింగ్ ట్రాక్‌తో కూడిన గార్డెన్ వున్నది. ఈ రోడ్డు బాగా ట్రాఫిక్ పెరిగిన కారణముగా కృష్ణలంకను కలుపుచూ బందరు కాలువమీద బ్రిడ్జి వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి యం.వి. రత్నబిందు, మేయరు గారి ప్రతిపాదన:-

115/443- సుమధుర కళానికేతన్, విజయవాడ వారి విన్నపము మేరకు ఈ క్రింది అంశమును ప్రవేశపెట్టుచున్నాను.

విజయవాడ నగరములో అనేక సాంస్కృతిక కళా సంస్థలు, కళా రూపాలు తయారు చేయుటకు సంసిద్దులౌతున్నా సరైన రిహార్సల్స్ రూము మరియు అన్ని వసతులతో కూడిన మినీ థియేటర్ లేకపోవుట వలన తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు. ఇందుమూలముగా నగరములో ఒకటి లేక రెండు చోట్ల కళాకారులకు రిహార్సల్స్ చేసుకొనుటకు వసతి మరియు తయారైన కళా రూపాలు ప్రదర్శించటానికి అన్ని ఆధునిక వసతులతో కూడిన మినీ థియేటర్ ఒకటి ఏర్పాటు చేయవలసినదిగా సుమధుర కళానికేతన్, విజయవాడ వారు కోరుచున్నారు.

పై విషయమై నగరపాలక సంస్థ స్థలాన్ని కేటాయించినచో కళాకారుల తరపున, పై తెలుపబడిన సంస్థ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టటానికి సిద్దముగా వున్నామని తెలియజేసినారు. నిర్వహణా భాద్యతలు కార్పోరేషన్ నియమించిన అధికారులతోనూ, కళా సంస్థల ప్రతినిధులతో కూడిన కమిటీ చేపడుతున్నది. అందుకు అనువైన రెండు స్థలాలను సూచించినారు. అవి 1) హనుమాన్‌పేటలో గల జంధ్యాల దక్షిణామూర్తి మెమోరియల్ హైస్కూల్ ఆవరణలో గల 200 చ.గజముల స్థలము, 2) తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము ప్రక్కన వీరబాబు ఆలయం దగ్గర నందు గల ఏదైనా ఒక స్థలము ఇప్పించవలసినదిగా తెలియజేయుచున్నారు.

శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

116/444- భవానీపురంలో నేషనల్ హైవే రోడ్డుకు 4వ క్రాస్ రోడ్డు డోర్ నెం.76-4-1A నుండి 76-4-18 వరకు గల రహదారికి స్వర్గీయ డా. బేతపూడి అరుణ కుమారి గారి పేరు నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

* * *

117/445- విజయవాడ నగరము నందు గల బుడమేరు కాలువ 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట నందు ప్రవహించుచున్నది. న్యూ రాజరాజేశ్వరీపేట నుండి నూజివీడు రోడ్డునకు వచ్చు మార్గము నందు ఆర్.సి.సి. పైపులతో కాజ్‌వే ఏర్పాటుచేసి రోడ్డు మార్గము 2005వ సంవత్సరము నందు ఏర్పాటు చేయడమైనది. బుడమేరు వరదల సందర్భము నందు కాజ్‌వేపై సుమారు 10 అడుగుల నీరు ప్రవహించి రోడ్డు మార్గము నిలుపుచేయవలసివచ్చుచున్నది మరియు ప్రమాదములు కూడా సంభవించుచున్నవి. అందుపై స్థానిక నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ వల్లాది విష్ణు వర్ధన్ గారు శాసన సభ సమావేశములందు సదరు బ్రిడ్జి నిర్మాణమునకు నగరపాలక సంస్థ నుండి ప్రతిపాదనలు గలవా అని ప్రశ్నించియున్నారు. మరియు 52వ డివిజన్ కార్పోరేటరు శ్రీ ఎరుబోరు రమణారావు గారు ఏప్రియల్ 2010 కౌన్సిల్ సమావేశము నందు సదరు బ్రిడ్జి ప్రతిపాదనలు తీసుకొని వచ్చియున్నారు. అందుపై సి.ఆర్. నెం.36, తేది: 16-04-10 తీర్మానము నందు సదరు బ్రిడ్జి నిర్మాణమునకు సంబంధించి ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

అందుపై పరిశీలించి 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట కాజ్‌వే ప్రదేశము నందు రెండు లైన్ల బ్రిడ్జి నిర్మించిన యెడల 49 మరియు 52వ డివిజన్ ప్రజలు బుడమేరు వరదలు వచ్చినప్పుడు రహదారి సౌకర్యము ఏర్పాటు అగుటయే కాక ఒన్ టౌన్ నుండి సింగ్ నగర్ ప్రాంతమునకు వచ్చు ప్రజలకు ప్రయాణ సదుపాయము అభివృద్ధి అగుననియు మరియు కేదారేశ్వరపేట అయోద్య నగర్ మెయిన్ రోడ్లపై ట్రాఫిక్ క్రమబద్దీకరించు అవకాశము కలదనియు తెలియచేయడమైనది.

2010-11 నగరపాలక సంస్థ బడ్జెట్ తీర్మానము నెం.1/344 తేది: 03-03-2010 నందు బ్రిడ్జిలు మరియు సబ్-వేల నిర్మాణమునకుగాను రూ.17.65 కోట్ల ప్రొవిజన్ చూపబడినది.

పై ప్రాముఖ్యతలను దృష్టిలో పెట్టుకొని 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట బుడమేరు కాజ్‌వే ప్రదేశమునందు రెండు లైన్ల బ్రిడ్జి నిర్మాణమునకు అగు అంచనా మొత్తము రూ.8.00 కోట్ల మంజూరుకై కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.ఇ11-141286/10)

118/446- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.249, ది.12-07-2010 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 9.416% నుండి 16.264% వరకు పెంచుతూ, అరియర్సు ది.1-1-10 నుండి ది.30-06-10 వరకు జూలై నెల పింఛనుతోపాటు ఆగష్టు నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.249, ది.12-07-2010 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-117664 / 2010)

119/447- శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు గారు చెప్పుల తయారీ సంఘం వారికి కాంప్లెక్స్ నిర్మాణం నిమిత్తం మ్యాంగో మార్కెట్ ఎదురు, సి.కె. రెడ్డి రోడ్డులో కాలువ గట్టున ఖాళీ స్థలము కేటాయించవలసినదిగా ఈ అంశము కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, పైన తెలిపిన విధంగా ప్రతిపాదించిన స్థలము కాలువ గట్టు అంచున వున్నది మరియు గ్రీనరీ అభివృద్ధి చేయబడినది. సదరు స్థలము కేటాయించుట సాధ్యపడనందున ఎగ్జిక్యూటివ్ అధారిటీ వారి ఆదేశములపై వాంబే కాలనీలోని ఎక్సెల్ ప్లాంట్ వద్ద 20 సెంట్ల స్థలము కానీ మరియు వేరే స్థలము ఏదైనా అనువుగా వున్న స్థలమును చెప్పుల తయారీ సంఘం వారికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం నిమిత్తం కేటాయించుటపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-141943/10)

శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్, 5వ వార్డు మెంబరు;

స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ కలపాల అంబేద్కర్, 3వ వార్డు; శ్రీ ఖాదర్, 27వ వార్డు;
శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు; శ్రీమతి డి.వి. మహాలక్ష్మి, 41వ వార్డు;

శ్రీమతి అన్నే ప్రసన్న; 4వ వార్డు; శ్రీమతి యం. సత్యవతి, 58వ వార్డు;
శ్రీ వెంకట సత్యన్నారాయణ, 1వ వార్డు మరియు శ్రీ యం. సుబ్బారావు,
2వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

120/448- 5వ డివిజన్‌లోని మాచవరం ప్రాంతములోని పోతినేని వారి వీధిలో గల "గిరికలభావి" గతంలో మాచవరం జాగీర్‌లోని ఈ ప్రాంతములో యాదవ కులస్తులు గ్రామ కంఠమునకు వదిలిన 75 చ.గ.ల స్థలములో ఈ భావి ఏర్పాటు చేయటం జరిగినది. ఇప్పుడు ఆ భావి పాడుపడి దోమలు పెరిగినవి, ఈ మధ్య ఈ భావిని పూడ్చడం జరిగినది. ఈ స్థలములో ఈ ప్రాంత వాసులు "కృష్ణుడి" గుడి నిర్మించుకొనుటకు ఆ స్థలం అడుగుచున్నారు. ఈ స్థలమును వారి అభ్యర్థనమేర ఈ ప్రాంతములో శ్రీ కృష్ణుని మందిరం లేనందున, గుడిని నిర్మించుకొనుటకు అనుమతినివ్వవలసినదిగా కోరుచున్నాము.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

* * *

121/449 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ ( IALA ) వారు ఆటోనగర్‌కు మంచినీటి సరఫరా చేయవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థను కోరియున్నారు.

అందుపై రోజుకు 1.85 మిలియన్ గ్యాలన్‌ల నీటిని రామలింగేశ్వరనగర్ నందు 10 MGD స్కీము ద్వారా సరఫరా చేయుటకు, ఇండస్ట్రియల్ టారిఫ్ క్రింద కిలో లీటరు ఒక్కింటికి రూ.35/- చొప్పున, మరియు రూ.2.00 లక్షలు డిపాజిట్టు వసూలు చేయుటకు ఆమోదించిన నెం.643, ది.23.3.2007 తేదిగల కౌన్సిల్ వారి తీర్మానము చదవడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము ననుసరించి వి.ఎ.సి.డి.సి.ఎల్ వారు రూ. 2.00 లక్షలు డిపాజిట్టు చెల్లించిరి. కాని ఇండస్ట్రియల్ టారిఫ్ క్రింద కిలో లీటరు ఒక్కింటికి రూ.35/- చొప్పున నిర్ణయించిన రేటు అధికముగా వున్నందున రూ.28/-లకు తగ్గింపు చేయవలసినదిగా ది.4.8.2010 గల లేఖ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్ వి.ఎ.సి.డి.సి.ఎల్ వారు కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ నీటి సరఫరా ఆదాయ వనరులను పెంచుకొనుటకుగాను మొదటి మూడు సం॥లకు కిలో లీటరు ఒక్కింటికి రూ.28/- చొప్పున గరిష్ఠ నీటి పరిమాణము 1.85 MGD వరకు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ ఆటోనగర్ వారికి వి.ఎ.సి.డి.సి.ఎల్ వారి ద్వారా మంచినీటి సరఫరా చేయుటకు గాను ప్రతిపాదన కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.EE3-02597/2008)

(signature) 4/8/10
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

(initials) 4.8.10

## ది.04-08-2010 బుధవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్
8. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
9. శ్రీమతి తాడి శకుంతల
10. శ్రీమతి నల్లూరు ఉషారాణి
11. శ్రీమతి కోనేరు రమాదేవి
12. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
13. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
14. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
15. శ్రీమతి కోగంటి విమల కుమారి
16. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
17. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
18. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
19. శ్రీమతి కాజ సరోజ
20. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
21. శ్రీ అడపా శేషగిరి
22. శ్రీ దోనేపూడి కాశీనాథ్
23. శ్రీ కోరాడ రామ్మోహన రావు
24. శ్రీ బుద్ధా జగన్నాధం
25. శ్రీ యలకల చలపతి రావు
26. శ్రీ ఖాధర్
27. శ్రీ పత్తి నాగేశ్వర రావు
28. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
29. శ్రీ తాజ్‌నోత్ దాసు
30. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
31. శ్రీమతి కోళ్ళ సుధారాణి
32. శ్రీ షేక్ కరీముల్లా
33. శ్రీమతి సుఖమంచి శైలజ
34. శ్రీమతి చిలకా సలోమి
35. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
36. శ్రీ బోయి సత్యబాబు
37. శ్రీ మహదేవు అప్పాజీ రావు
38. శ్రీ నూకల నాగేశ్వర రావు
39. శ్రీమతి మల్లిక బేగం
40. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
41. శ్రీ కునుకు రాజశేఖర్
42. శ్రీమతి వీరమాచినేని లలిత
43. శ్రీ యాదల శ్రీనివాస రావు
44. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
45. శ్రీ సామంతపూడి నరసరాజు
46. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
47. శ్రీ మీసాల రాజేశ్వర రావు
48. శ్రీ దోనేపూడి శంకర రావు
49. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
50. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
51. శ్రీ ఎరుబోతు రమణా రావు
52. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
53. శ్రీ గోగుల రమణా రావు
54. శ్రీ చిగురుపాటి బాబూరావు
55. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
56. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
57. శ్రీమతి మురిపాల సత్యవతి
58. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ సంపర రామ్మోహన రావు
2. శ్రీ కోరాడ విజయ కుమార్
3. శ్రీమతి చలపాటి లలితాదేవి
4. శ్రీమతి కడియం చారమ్మ
5. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

1/329 -- ధృవ పరచడమైనది

2/330 -- ప్రశ్నలు - జవాబులు

| | | |
|---|---|---|
| 3/331 | -- | అజిత్‌సింగ్ నగర్‌లో ఉన్న మున్సిపల్ షాదిఖానా గ్రౌండ్‌లో షాదిఖానా నిర్మాణమునకు సంబంధించినటువంటి ప్రాంతమును మినహాయించి, ఖాళీగా వున్న స్థలములో అజిత్‌సింగ్ నగర్‌లోని 1600 గజములు స్థలమును అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారికి ఈద్గ నిర్మించుటకు పడమర వైపు స్థలములో కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.<br>3/331వ అంశము మొదలుపెట్టిన వెంటనే CPI, CPI (M), TDP సభ్యులు నగరములోని దోమలను అరికట్టు విషయమును మలేరియా, డెంగూ మొదలగు విష జ్వరములకు సంబంధించి మొదలగు అంశములను ముందుగా చర్చించుటకు అనుమతించవలసినదిగా కోరినారు. అనుమతి నిరాకరించినందులకుగాను పై తెల్పిన సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 4/332 | -- | డోర్ నెం.6-1/10-1 నుండి 6-1/10-8B వరకు గల వీధికి " చిలకా మార్తమ్మ వీధి " గా నామకరణము చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 5/333 | -- | పాత P & T కాలని నందుగల పార్కునకు " గుదె పద్మావతి వి.యం.సి. పార్కు " గా నామకరణము చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 6/334 | -- | ఈ అంశమునకు సంబంధించి మరియొకసారి పాత రికార్డులను పరిశీలించి ఏ విధమైన పేరు లేనియెడల సదరు వీధికి చిలకా మోజెస్ రోడ్డుగా నామకరణము చేయుటకు ఆమోదించుచూ తీర్మానించడమైనది. |
| 7/335 | -- | వాయిదా వేయడమైనది |
| 8/336 | -- | ఆఫీసు వారు చేసిన సూచనలను ఆమోదించుచూ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి పంపుటకు ఆమోదించడమైనది. |
| 9/337 మరియు 43/371 | -- | " చెన్నం పుల్లమ్మ వీధి " గా నామకరణము చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 10/338 | -- | డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో నిర్మించుచున్న ఎలిమెంటరీ స్కూలునకు (JNNURM) " కీ.శే. మహాదేవు రామారావు స్కూలు " గా నామకరణము చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 11/339 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 12/340 | -- | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 13/341 మరియు 14/342 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 15/343 | -- | జవహర్ ఆటోనగర్ వర్కర్స్ కాలనీ నందు గల నగరపాలక సంస్థ పాఠశాల స్థాయిని ఉన్నత పాఠశాలను అప్ గ్రేడ్ చేయుటకు, డ్రాపౌట్స్‌ను నివారించుటకుగాను ప్రతి విద్యా సంవత్సరము క్లాసులు పెంచుకొనుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 16/344 | -- | తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది. |
| 17/345, 25/353, 56/384, 75/403, 76/404 & 108/436 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 18/346 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |

| | | |
|---|---|---|
| 19/347 | -- | వాయిదా వేయడమైనది. |
| 20/348 నుండి 22/350 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 23/351 మరియు 24/352 | -- | తక్షణమే కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 26/354 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 27/355 మరియు 28/356 | -- | తక్షణమే కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 29/357 | -- | ప్రతిపాదనలో గౌరవ వ్యక్తుల పేర్లు తొలగిస్తూ సదరు అంశమునకు సంబంధించి తగు చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 30/358 | -- | ప్రభుత్వం వారి మెమో నెం.141/60/K2/2007-4, తేది.4-2-2008 నందు తెలిపిన ప్రకారము రెల్లీస్ కాలనీలోని ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్స్ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 31/359 నుండి 35/363 వరకు | -- | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 36/364 | -- | చిట్టూరి విశ్వేశ్వరరావు పార్కు సెంటర్‌లో నాలుగు రోడ్ల కూడలి నందు మహాత్మ జ్యోతిరావ్‌పులె విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు ఆమోదించడమైనది |
| 37/365 | -- | ఈ అంశమునకు సంబంధించి స్థానికుల నుండి కొన్ని అభ్యంతరములు వచ్చి ఉన్నవి. 1 నుండి 11 మరియు 13 నుండి 19 వరకు మరియు 21 నుండి 27 వరకు ఆఫీసు రికార్డులలో సరిపోవుట వలన వీటికి వీధి పేర్లతో బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగాను, అభ్యంతరాలు వచ్చిన వరుస నెం.12, 20 లను పరిశీలించి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 38/366 | -- | 1. నైజాంగేటు రోడ్డు మరియు కంసాలిపేట రోడ్డు కార్నర్‌లో స్కెచ్‌లో చూపిన విధముగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి కాంస్య విగ్రహము ఏర్పాటు చేయుటకు ఆల్ ఇండియా SC, ST రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ వారికి అనుమతి ఇవ్వడమైనది.<br>2. రోడ్డు వెడల్పునకు ఏ విధమైన ఆటంకము లేకుండా నెహ్రూనగర్ డొంకరోడ్డు నందు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>3. నల్లగేటు సెంటర్ డౌన్‌లో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>4. రోడ్డు వెడల్పునకు ఏ విధమైన ఆటంకము లేకుండా కబేళా సెంటర్ నందు డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>5. రోడ్డు వెడల్పునకు ఏ విధమైన ఆటంకము లేకుండా చిట్టినగర్ సెంటర్‌లో టన్నల్‌రోడ్డు - కె.టి.రోడ్డు కార్నర్‌లో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>6. G.V.S.S. శాస్త్రి పార్కువద్ద డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>7. అలంకార్ సెంటర్‌లో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>8. రాజరాజేశ్వరిపేట ఎర్రకట్ట మెట్ల దగ్గర డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>9. సి.కె.రెడ్డి రోడ్డులో సెంట్రల్ వేర్ హౌస్ ప్రక్కన పార్కులో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>10. స్థానిక అంబేద్కర్ కాలని, ఏలూరు కాలువ ప్రక్కన చిన్న ఉద్యాన వనములో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది. |

| | | |
|---|---|---|
| 39/367 & 41/369 | -- | ఆఫీసు సుచన ఆమోదించడమైనది. |
| 40/368 | -- | " గండూరి వారి వీధి " గా నామకరణము చేయుటకు తీర్మానించడమైనది. |
| 42/370 | -- | "డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పోరేషన్ మెటర్నిటి సెంటర్ " గా నామకరణము చేయుటకు తీర్మానించడమైనది. |
| 44/372 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 45/373 | -- | 1. క్రాంబ్‌వే రోడ్డులోని స్వాతి థియేటర్ ఎదుట డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>2. గణపతిరావు రోడ్డులో డివైడర్‌ను ఆనుకొని డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది. |
| 46/374 | -- | టౌన్ సర్వేయర్‌గారితో రూపొందించిన స్కెచ్‌లను పరిశీలించి ప్రభుత్వ S.C. మహిళా హాస్టల్ భవనమునకు సంబంధించిన స్థలమునకు బదులుగా R.S.No.50/1 (P) లో గల 416.41 చ.గ.ల స్థలమును శ్రీ చలమలసెట్టి హేమంత కుమార్ గారి పేరున బదలాయించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 47/375 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 48/376 | -- | పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. |
| 49/377 | -- | రికార్డు చేయడమైనది. |
| 50/378 | -- | 1. రైల్వే గోడ ఆనుకొని పంజా సెంటర్ వద్ద డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>2. మౌలానా ఆజాద్ సెంటర్‌లో వెస్ట్ బుకింగ్ రైల్వే స్టేషన్ దగ్గర శ్రీ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్థూపమును ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>3. ఊర్మిళానగర్ పార్కు సెంటర్‌లో పార్కు గోడ దగ్గర డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడమైనది.<br>ఈ అంశము నందు CPI, TDP, CPI (M) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 51/379 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 52/380 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 53/381 మరియు 54/382 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 55/383 | -- | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 57/385 నుండి 60/388 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 61/389 | -- | స్కూలు నిర్వహణకు ఏ విధమైన ఆటంకము లేకుండా వ్యాయామశాల ఏర్పాటు చేయుటకు మరియు ఉత్తరము వైపున గోడ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 62/390 | -- | ప్రాధమిక ఆరోగ్య కేంద్రమునకు " కీ.శే. ఆకుల నారాయణరావు ఆరోగ్య కేంద్రము " గా నామకరణము చేయుటకు తీర్మానించడమైనది. |

| | | |
|---|---|---|
| 63/391 మరియు 64/392 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 65/393 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 66/394 మరియు 67/395 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 68/396, 69/397 మరియు 70/398 | -- | తక్షణమే కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 71/399 | -- | జక్కంపూడి గ్రామము నందు నిర్మించుచున్న (JNNURM) ఇళ్లనందు గల నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్సునకు " కీ.శే. అడ్డూరి రాములు " గారి పేరుతో నామకరణము చేయటకు తీర్మానించడమైనది. |
| 72/400 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 73/401 | -- | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 74/402 & 77/405, 78/406 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 79/407 | -- | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది |
| 80/408 నుండి 88/416 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 89/417 | -- | పరిశీలనార్థము వాయిదా వేయడమైనది. |
| 90/418 నుండి 92/420 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 93/421 & 94/422 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 95/423 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 96/424 | -- | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 97/425 నుండి 107/435 వరకు మరియు 109/437 నుండి 114/442 వరకు | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |

| | | |
|---|---|---|
| 115/443 | -- | విజయవాడ నగరము నందు కళా సంస్థలు (డ్రామా, డ్యాన్స్, మ్యూజిక్ ఇత్యాది) ఆయా రంగాలలో "శిక్షణ" పొందుటకు వీలుగ రిహార్సల్స్ రూమ్స్, వసతి, మినీ థియేటర్, నిర్మాణము చేసుకొనుటకు, హనుమాన్‌పేట నందు గల "డా. జంధ్యాల దక్షిణామూర్తి, నగరపాలక సంస్థ పాఠశాల" వెనుక భాగమున పడమర వైపున గల మున్సిపల్ రోడ్డు నుండి ప్రవేశముండునట్లుగా నగరపాలక సంస్థకు చెందిన శరణార్థుల భవనమునకు ప్రక్క నుండి షుమారు 200 నుండి 300 చ.గ.ల స్థలమును "సుమధుర కళానికేతన్" విజయవాడ వారికి ఈ క్రింది నియమ నిబంధనలతో కేటాయించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది :<br><br>**" నియమ - నిబంధనలు "**<br>1. సదరు భవననిర్మాణము - నిర్వహణకు సంబంధించిన కమిటి ఏర్పాటు చేయవలెను. కార్పోరేషన్ కమీషనర్, మేయర్, డిప్యూటి మేయర్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్, స్థానిక కార్పోరేటరు, నగరమునందలి వివిధ కళా సంస్థలకు సంబంధించిన ప్రతినిధులతో సదరు కమిటీ ఏర్పాటు చేయవలెను.<br>2. భవన నిర్మాణము కార్పోరేషన్ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలి.<br>3. ఏ విధమైన "వ్యాపార కార్యకలాపాలకు" ఉపయోగించరాదు.<br>4. సదరు ఆస్థిపై ఏ విధమైన యాజమాన్యపు హక్కు "సుమధుర కళానికేతన్" సంస్థకుగాని, వ్యక్తులకుగాని వుండవు. సదరు ఆస్థి మొత్తం "విజయవాడ నగరపాలక సంస్థకు" మాత్రమే చెందియుండును.<br>5. నిర్వహణకు సంబంధించి ఏ విధమైన ఫీజులు వసూలు చేయరాదు.<br>6. నిర్ధేశింపబడిన కార్యక్రమాలకు తప్ప ఇతరత్రా సదరు భవనమును ఉపయోగించరాదు.<br>7. నగరపాలక సంస్థకు అవసరమైన యెడల ఎప్పుడైనా సదరు ఆస్థిని స్వాధీనము చేసుకొనుటకు అధికారము కలదు. |
| 116/444 | -- | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 117/445 | -- | ఆఫీసు వారి సూచనను ఆమోదిస్తూ తక్షణమే కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 118/446 | -- | ఆఫీసు సూచనను రికార్డు చేయడమైనది. |
| 119/447 | -- | వాంబే కాలనీలో ఎక్సెల్ ప్లాంటు వద్ద 20 సెంట్ల స్థలమును చెప్పుల తయారీ సంఘము వారికి కాంప్లెక్సు నిర్మాణము కొరకు మంజూరు చేయుచూ తీర్మానించడమైనది. |
| 120/448 | -- | బావిని పూడ్చుగా వచ్చిన 75 చ.గ.ల స్థలములో శ్రీ కృష్ణ ధ్యాన మందిరమును నిర్మించుకొనుటకు అనుమతిస్తూ తీర్మానించడమైనది. |
| 121/449 | -- | నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటి పన్ను నీటి పన్ను కాంప్లెక్సు అద్దెలు తదితర బకాయిలు చెల్లించి, రోడ్డు పని పూర్తి అయిన తదుపరి మాత్రమే IALA వారికి మంచినీరు సరఫరా చేయుటకు ఆమోదిస్తూ తీర్మానించడమైనది. |

సభాధ్యక్షుల వారైన గౌ. మేయరు గారు రాత్రి గం.8.10 ని.లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./- డి.ఐజక్ బాబు,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- యం.వి.రత్నబిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.